# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption


హైదరాబాద్
8-7-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 106

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## హైదరాబాద్ లో ప్రాంతీయ రగడ!

**ప్రభుత్వ కార్యాలయాల తరలింపు పై అసదుద్దీన్ ఓవైసీ హాట్ కామెంట్స్**

**తెరపైకి ప్రాంతీయ సెంటిమెంట్**




క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ విషయంలో ఇప్పటివరకు ఎంఐఎం అనుకూలంగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. కానీ ఇప్పుడు హైదరాబాద్ లో చిచ్చు పెట్టేలా ఉంది అసదుద్దీన్ ప్రకటన. గడిచిన రెండేళ్లలో సౌత్, వెస్ట్ హైదరాబాద్ జిల్లాలనుంచి అనేక ప్రభుత్వ కార్యాలయాలను వేరే ప్రాంతాలకు తరలించారు.

3లో

## ఒక్క డైరీతో అవినీతి అధికారి మటాష్!

**డీఎస్పీ భీమ్ రెడ్డి అవినీతిని త్వరగా ఛేదించిన ఏసీబీ**

**రూ.500 కోట్ల అక్రమ ఆస్తులను పట్టించిన డైరీ**



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** డైరీ.. దినచర్యతో పాటు దయనందిన జీవితాన్ని రాసుకునే ఒక పుస్తకం. ప్రతి ఒక్కరి జీవితంలో డైరీ అనేది భాగంగా ఉండేది.

## కేటీఆర్ కుమారుడికి తీవ్ర గాయాలు!

**జిమ్ లో వర్కౌట్స్ చేస్తుండగా తూలిపడి..**

**హుటాహుటిన ఆసుపత్రికి తరలింపు**

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కుమారుడు హిమాన్షు రావు ప్రమాదానికి గురయ్యారు. జిమ్ లో వర్కౌట్స్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడడంతో



- మిగతా3వ పేజీలో

## మెట్రో అంత ఈజీ కాదు!

**ఆరాటపడుతున్న సీఎం రేవంత్**

**కేంద్రానికి వరుసగా లేఖలు**

**నెలల తరబడి సమయం పట్టే అవకాశం**



**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు పై సీఎం రేవంత్ దూకుడుగా వ్యవహరించారు. వీలైనంత త్వరగా ఆ ప్రాజెక్టును పట్టాలెక్కించాలని చూస్తున్నారు. కానీ అది అంత సులువు కాదు. హైదరాబాద్ మెట్రో టికోవర్, పేజ్ 2 ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని స్ట్రాంగ్ గా నిర్ణయించుకున్నారు రేవంత్.

ఇప్పటికే ఎస్బిఐ క్యాప్స్ ను రంగంలోకి దింపాలని నిర్ణయించారు. ఇది జరిగి రెండు వారాలు దాటిపోతుంది. కానీ కేంద్రం నుంచి ఎటువంటి కదలిక లేదు.

2లో



## కొండా సురేఖ అలక!

**తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మహిళా మంత్రి**

**రాష్ట్ర నాయకత్వంపై ఢిల్లీకి ఫిర్యాదు**

**తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారా? హై కమాండ్ తో తాడోపేడో తేల్చుకోవాలని చూస్తున్నారా? పార్టీ నాయకత్వానికి లేఖ రాయాలని భావిస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న

- మిగతా 2వ పేజీలో

## కవితకు మళ్ళీ షాక్!

**పార్టీ పేరు పై కలుగజేసుకోలేమని తేల్చి చెప్పిన ఢిల్లీ హైకోర్టు**

**టిఆర్ఎస్ పేరును నిరాకరించిన ఈసి**

**న్యాయస్థానాన్ని ఆశ్రయించినా దొరకని ఫలితం**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :** కల్వకుంట్ల కవితకు షాక్ ల మీద షాక్ లు తగులుతూనే ఉన్నాయి. తెలంగాణ రక్షణ సేన పేరుతో.. టిఆర్ఎస్ అని పేరు వచ్చేలా ఆమె ఈసీకి చేసుకున్న



## ఆస్తి విలువ ప్రకారం పన్ను!

**గ్రేటర్ హైదరాబాద్ పాలనా వ్యవస్థలో మార్పు**

**1955 నాటి పాత జిహెచ్ఎంసి చట్టం రద్దు**

**తెలంగాణ ప్రభుత్వం సంచలనం**




**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:** తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ హైదరాబాద్ పాలనా వ్యవస్థలో.. గత ఏడు దశాబ్దాల్లో ఎన్నడూ

2లో



## ఈటెల రాజేందర్ యూటర్న్!

**కెసిఆర్ ప్రాజెక్టుకు సానుకూల ప్రకటన**

**ఇరకాటంలో భారతీయ జనతా పార్టీ**

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

తెలంగాణ బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ యూటర్న్ తీసుకున్నారా? ఆయన తిరిగి భారత రాష్ట్ర సమితిలో చేరుతారా? అందుకే కేసిఆర్ కు సానుకూల ప్రకటనలు చేస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు పై వివాదం నడుస్తున్న వేళ.. ఎంపీ ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. బిజెపిలో అంతర్గత విభేదాలు ఉన్నట్లు ప్రచారం మొదలైంది.

3లో

## ఆ 38 మందికి ఉరిశిక్ష!

**గుజరాత్ పేలుళ్ల కేసులో హైకోర్టు సంచలన తీర్పు**

**18 సంవత్సరాల తరువాత బాధిత కుటుంబాలకు న్యాయ ఊరట**

## జనసేనలోకి వంగవీటి రంగా కుమార్తె!

**త్వరలో పవన్ తో భేటీ**

**రంగా-రాధా మిత్రమండలి ద్వారా కార్యక్రమాలు**

**పొలిటికల్ ఎంట్రీ కి సిద్ధం**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకోనుంది. త్వరలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో వంగవీటి మోహన్ రంగా కుమార్తె ఆశా కిరణ్ భేటీ కానున్నారు.



## విశాఖలో కాగ్నిజెంట్!

**ప్రత్యేక సెజ్ ఏర్పాటుకు ప్రపంచ దిగ్గజ సంస్థ**

**కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్**

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీలో నిరుద్యోగ యువతకు గుడ్ న్యూస్. విశాఖ కేంద్రంగా మరో ఐటి దిగ్గజం తన కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వం సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విశాఖపట్నంలో అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ కొత్త

2లో






# మెట్రో అంత ఈజీ కాదు!

(మొదటి పేజీ తరువాయి)

దీంతో సీఎం రేవంత్ మరోసారి స్పందిస్తూ కేంద్రానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రులు మనోహర్లాల్ కట్టర్, కిషన్ రెడ్డిలకు లేఖలు రాశారు. దీంతో మరోసారి హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు ప్రధాన చర్చకు దారి తీసింది.

**లి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా..**

మెట్రో పేజ్ 1 ను తెలంగాణ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఫేజ్ 2 పనులను వేగవంతం చేయడానికి అవసరమైన ఆర్థిక ముసాయిదా, విలువ నిర్ధారణ, రి ఫైనాన్సింగ్ ప్రక్రియల కోసం ఎస్బిఐ క్యాప్స్ ను వెంటనే నియమించాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఆలస్యం అయ్యే కొద్ది ప్రాజెక్టు వ్యయం పెరగడమే కాకుండా, కార్యాచరణలు అనిశ్చితి ఏర్పడుతుందని లేఖలో ఆందోళన వ్యక్తం చేశారు. నిజానికి తెలంగాణ ప్రభుత్వం ఎప్పటికీ టేకోవర్ కోసం చేసిన లోన్ ప్రయత్నాలు పూర్తయ్యాయి. కానీ చివరి నిమిషంలో కేంద్రం అడ్డు పుల్ల వేసి కొత్త ప్రక్రియను ప్రతిపాదించింది. తప్పనిసరి పరిస్థితుల్లో దానికి రేవంత్ కూడా అంగీకరించారు. కానీ అది కూడా ఆలస్యం అవుతోంది.

**ఫైళ్ల క్లియరెన్స్..**

హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ గడ్డి పట్టుదలతోనే ఉన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సాగే అధికారిక వ్యవహారాలు, ఫైళ్ళ కదలికలు ఎంత ఆలస్యంగా సాగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రభుత్వ వ్యవస్థల్లో ఏ చిన్న పెద్ద నిర్ణయం జరగాలన్న అది ప్రాసెస్ ప్రకారమే జరగాల్సి ఉంటుంది. ముఖ్యంగా మెట్రో లాంటి వేల కోట్ల రూపాయల భారీ అంతర్జాతీయ మౌలిక వసతుల ప్రాజెక్టును.. ఒక ప్రైవేటు భాగస్వామ్యం నుంచి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా తన చేతుల్లోకి తీసుకోవడం అనేది అంత సులువు కాదు. లేఖలు రాసినంత ఈజీ కాదు. దాని వెనుక అనేక లీగల్, టెక్నికల్, ఫైనాన్షియల్ క్లియరెన్స్ లు చేయాల్సి ఉంటుంది.

**అధికారిక నిబంధనలు..**

కచ్చితంగా ఇది నెలల తరబడి పట్టే ప్రక్రియ గా అర్థం అవుతోంది. కేంద్ర నిబంధనల ప్రకారం.. ఎస్బిఐ క్యాప్స్ లాంటి థర్డ్ పార్టీ సంస్థ వ్యాల్యూయేషన్ నివేదిక ఇవ్వడానికి.. ఆ నివేదికలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, ఆర్థిక శాఖలు క్షుణ్ణంగా పరిశీలించడానికి కచ్చితంగా నెలల తరబడి సమయం పట్టడం ఖాయం. ఇరు ప్రభుత్వాల మధ్య అంగీకారం కుదిరిన, ఈక్విటీ షేరింగ్, అప్పుల సర్దుబాటు వంటి వ్యూహాత్మకాంశాలపై పదుల సంఖ్యలో ఉన్నత స్థాయి కమిటీల సమావేశాలు జరగాల్సి ఉంది.. రేవంత్ ఎన్ని రకాల ఒత్తిడి తెచ్చినా.. కేంద్ర ప్రభుత్వ యంత్రాంగం తన సొంత నిబంధనలు, సుదీర్ఘ అధికారిక ప్రక్రియల ప్రకారమే అడుగులు వేస్తుంది తప్ప.. వేగం పెంచడం అంత సులువు కాదు. మెట్రో రెండో దశ పట్టాలెక్కడం అంత ఈజీ కూడా కాదు.

# కవితకు మళ్ళీ షాక్!

దరఖాస్తు తిరస్కరణకు గురైంది. దీనిని సవాల్ చేస్తూ ఆమె ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించగా.. విచారించేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. కేంద్ర ఎన్నికల సంఘం జూన్ 23న తమ పార్టీ పేరు ఖరారు పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పంపిన నోటీసును కవిత సవాల్ చేశారు. ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఈ కేసు విచారణ చేపట్టలేదని న్యాయస్థానం తేల్చి చెప్పడంతో ఎదురుదెబ్బ తగిలినట్లు అయ్యింది.

**టిఆర్ఎస్ కోసం ఆరాటం..:** కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి పేరుతో సుదీర్ఘకాలం రాజకీయాలు చేశారు. తెలంగాణకు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. రెండోసారి సైతం అధికారంలోకి వచ్చారు. జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న ఉద్దేశంతో భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చారు. ఆ తరువాతనే కెసిఆర్ పార్టీకి ఇబ్బందులు ఎదురయ్యాయి. ప్రజాదరణ కోల్పోయింది ఆ పార్టీ. అయితే పార్టీ నుంచి సస్పెన్షన్కు గురైన కవిత టిఆర్ఎస్ పేరుతో రాజకీయాలు మొదలు పెట్టాలని భావించారు. అదే పేరు వచ్చేలా తన పార్టీకి తెలంగాణ రక్షణ సేన అని పేరు పెట్టారు. అదే పేరుతో ఈసీకి దరఖాస్తు చేసుకోగా అభ్యంతరాలను స్వీకరించింది ఎన్నికల సంఘం. దాదాపు 700కు పైగా అభ్యంతరాలు రావడంతో టిఆర్ఎస్ పేరుతో అనుమతి ఇవ్వలేదు ఈసీ. టిఆర్ఎస్ పేరుతో సుదీర్ఘ రాజకీయాలు నడిపిన పార్టీ నుంచి అభ్యంతరాలు రావడంతో అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పింది. దానికి పూర్తిగా భిన్నంగా ఉండే మరో ప్రత్యామ్నాయ పేరును సూచించాలంటూ కవితకు ఈసీ నోటీసులు జారీచేసింది. దీంతో ఆమె వ్యూహాలకు బ్రేక్ వేసినట్లు అయింది.

**న్యాయ పోరాటానికి సిద్ధం..:** అయితే ఈసి పై న్యాయ పోరాటానికి సిద్ధపడ్డారు కవిత. ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై జరిగిన విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కవిత తరపు న్యాయవాదుల వాదనలపై కొన్ని కీలక వ్యాఖ్యలు చేస్తూ చురకలు అంటించడం విశేషం. తెలంగాణ రక్షణ సమితికి ప్రత్యామ్నాయంగా తెలంగాణ రక్షణ అనే పేరును పరిశీలించాలని కవిత లాయర్లు కోరారు. కానీ న్యాయస్థానం దాని తోసి పుచ్చింది. ఆ పేరు పెట్టినా కూడా సంక్షిప్తంగా చూస్తే మళ్ళీ టిఆర్ఎస్ అనే వస్తుందని.. తద్వారా ఈసీ లేవనెత్తిన ప్రధానాభ్యంతరానికి ఎలాంటి పరిష్కారం దొరకనట్లే అవుతుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. అందుకే ఈ వ్యవహారంలో తల దూర్చలేము అని తేల్చి చెప్పింది. ఎన్నికల సంఘం జారీచేసిన అభ్యంతరాల నోటీస్కు ముందుగా కవిత పద్ధతి ప్రకారం ఈ సి కె సరైన సమాధానం సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ ప్రాథమిక దశలోనే కోర్టు జోక్యం చేసుకొని పిటిషన్ ను విచారణకు స్వీకరిస్తే.. అది స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం చట్టపరమైన అధికార విధుల్లో జోక్యం చేసుకోవడమే అవుతుందని అభిప్రాయపడింది. దీంతో ఆదిలోనే కవితకు అడ్డంకులు ఎదురైనట్లు అవుతోంది.

# ఆస్తి విలువ ప్రకారం పన్ను!

(మొదటి పేజీ తరువాయి)

లేనంత అతిపెద్ద సంస్కరణకు శ్రీకారం చుట్టింది. 1955 నాటి పాత జిహెచ్ఎంసి చట్టాన్ని పూర్తిగా రద్దు చేసింది. మారుతున్న కాలం, వేగంగా విస్తరిస్తున్న నగర అవసరాలకు అనుగుణంగా సరికొత్త చట్టాన్ని తీసుకురాబోతోంది. అందులో భాగంగా ది డ్రాఫ్ట్ కోర్ అర్బన్ రీజియన్ బిల్, 2026 ముసాయిదాను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది. క్యూర్ బిల్లుగా పిలుస్తున్న ఈ మార్పును హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతంలో పౌర సేవలను మరింత వేగవంతం చేయడానికి, పరిపాలనను మరింత ఆధునికరించడానికి.. ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

**ఒకే పాలన చట్టం కిందకు..**

మూడు కార్పొరేషన్లను ఒకే పరిపాలన చట్టం కిందకు తీసుకురావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం గా తెలుస్తోంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోకి వచ్చే జిహెచ్ఎంసి, సైబరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ లను.. ఒకే సమగ్ర పరిపాలన చట్టం కిందకు తీసుకురావడం దీని ప్రధాన ఉద్దేశం. ప్రస్తుతం నగరంలో అర్బన్ ప్లానింగ్, రోడ్లు, తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రవాణా, ప్రజారోగ్యం, విపత్తుల నిర్వహణ వంటి సేవలను వేర్వేరు విభాగాలు చూస్తుండడంతో సమన్వయ లోపం తలెత్తుతోంది. ఈ కొత్త చట్టం ద్వారా ఈ విభాగాలన్నింటినీ అనుసంధానించనున్నారు. తద్వారా ప్రాజెక్టుల అమలు వేగవంతం కావడమే కాకుండా పౌరులకు నాణ్యమైన సేవలు అందుతాయని భావిస్తున్నారు.

**మార్కెట్ రేట్లకు అనుగుణంగా..**

ఇప్పటివరకు యాన్యువల్ రెంటల్ వ్యాల్యూ ఆధారిత ఆస్తిపన్ను విధానం కొనసాగుతూ వస్తోంది. దానికి స్వస్తి పలుకుతూ మార్కెట్ రేట్లకు అనుగుణంగా ఉండే క్యాపిటల్ వేల్యూ ఆధారిత సరికొత్త ఆస్తిపన్ను అసెస్మెంట్ నమూనాను ప్రవేశపెట్టాలని ప్రతిపాదించారు. ఒక స్మార్ట్ గవర్నెన్స్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని బిల్లులో ప్రతిపాదించారు. వీటితో పాటు జిఐఎస్ ఆధారిత అర్బన్ ప్లానింగ్, భూగర్భ యుటిలిటీల సమగ్ర నిర్వహణ, ఒకే డిజిటల్ ప్లాట్ ఫామ్ ద్వారా పౌర సేవలు, సులభతర వాణిజ్యంలో భాగంగా సింగిల్ ట్రేడ్ లైసెన్స్ విధానం, సరళీకృత భవన నిర్మాణం అనుమతుల ప్రక్రియ వంటి కీలక సంస్కరణలను ఇందులో పొందుపరిచారు. పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించే భవనాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, సకాలంలో పనులు చెల్లించే వారికి రాయితీలు వర్తింపజేయనున్నారు.

**లి ప్రజాభిప్రాయానికి అవకాశం..**

అయితే ఈ కొత్త విధానంపై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు పబ్లిక్ డొమైన్ లో ఉంచారు. హైదరాబాద్ నివాసితులు, ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, నిపుణులు, పారిశ్రామిక రంగానికి చెందిన ప్రముఖులు ఈ ముసాయిదాను పరిశీలించి.. తమ విలువైన సలహాలు, సూచనలను ఈనెల 24 లోగా సమర్పించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కోరింది. అధికారిక జిహెచ్ఎంసి వెబ్సైట్ ద్వారా ప్రజలు తమ ఫీడ్ బ్యాక్ ను పంపవచ్చని.. వచ్చిన సూచనలను నిశితంగా పరిశీలించిన తర్వాతే ఇల్లుకు తుది రూపం ఇచ్చి అసెంబ్లీలో ప్రవేశపెడతామని ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పష్టం చేశారు.

# విశాఖలో కాగ్నిజెంట్!

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక సెజ్ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ సెజ్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర యువతకు భారీ ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఇప్పటికే విశాఖ ఐటీ హబ్ గా మారిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్నాయి. ఇప్పుడు కాగ్నిజెంట్ రాకతో విశాఖ స్వరూపం మారనుంది.

**మధురవాడలో ఏర్పాటు..**

విశాఖలోని మధురవాడ ఐటీ సెజ్ పరిధిలోని హిల్ నెంబర్ 2 లో ఈ క్యాంపస్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ క్యాంపస్ ఏర్పాటు కోసం గతంలోనే ప్రాథమిక అనుమతులు లభించాయి. తాజాగా కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ తుది ఆమోదం రావడంతో... ప్రాజెక్టు పనుల్లో వేగం పుంజుకొనుంది. ఇప్పటికే మధురవాడ ప్రాంతంలో అనేక ఐటీ సంస్థలు కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా కాగ్నిజెంట్ రాకతో ఐటీ విస్తరణకు మరింత దోహదపడనుంది.

**నిరుద్యోగ యువతకు మేలు..**

విశాఖలో ఈ సెజ్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే ఎంతోమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ముఖ్యంగా ఉత్తరాంధ్రకు చెందిన యువ ఇంజనీర్లు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అటువంటి వారికి స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే పరిస్థితి ఉండదు. విశాఖను ఐటి హబ్ గా ప్రభుత్వం అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అంతర్జాతీయ సంస్థలు విశాఖ వైపు చూడడంతో ప్రభుత్వం కూడా చురుగ్గా వ్యవహరిస్తోంది. కాగ్నిజెంట్ వంటి ప్రపంచ స్థాయి సమస్త విశాఖ రావడంతో మరిన్ని సంస్థలు విశాఖ వైపు చూసే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ఏపీ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకు వెళ్లేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. విశాఖ ఐటీ సెక్టర్ వృద్ధి చెందడం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుంది. ఇది ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధికి కీలకంగా మారనుంది. రాబోయే రోజుల్లో విశాఖలో మరిన్ని ఐటి సంస్థలు వచ్చే అవకాశం పెరుగుతుంది.

# ఆ 38 మందికి ఉరిశిక్ష!

క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్: దేశ చరిత్రలోనే అత్యంత కిరాతకమైన ఉగ్రదాడుల్లో.. 2008 అహ్మదాబాద్ వరుస పేలుళ్ల ప్రధానమైనది. ఈ కేసుకు సంబంధించి గుజరాత్ హైకోర్టు మంగళవారం చారిత్రాత్మక తీర్పును వెల్లడించింది. ఈ కేసులో 38 మంది దోషులకు ప్రత్యేక న్యాయస్థానం విధించిన ఉరిశిక్షను హైకోర్టు పూర్తిగా సమర్థించింది. తమకు పడిన మరణశిక్షణ సవాల్ చేస్తూ నిషేధిత ఉగ్రవాద సంస్థ ఇండియన్ ముజాహిద్దీన్ కి చెందిన నిందితులు పిటిషన్లు దాఖలు చేశారు. కానీ వాటిని నిర్ద్వంద్వంగా కొట్టివేసింది గుజరాత్ హైకోర్టు. దీంతో ఈ కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఉగ్రవాదులకు షాక్ తగిలినట్లు అయింది.

**వరుస పేలుళ్లతో..:** 2008 జూలై 26న గుజరాత్ లోని అహ్మదాబాద్ నగరం లో 70 నిమిషాల వ్యవధిలో 21 బాంబు పేలుళ్ల సంభవించాయి. ఈ ఉగ్ర దాడిలో 56 మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 240 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనలో గాయపడిన వారికి చికిత్స అందిస్తున్న సివిల్ ఆసుపత్రి, ఎల్జి ఆసుపత్రుల వద్ద కూడా బాంబు పేల్చి ఘోరానికి ఒడిగట్టారు. దశాబ్ద కాలానికి పైగా వాదనలు కొనసాగా ఈ కేసులో. 2022 అహ్మదాబాద్ ప్రత్యేక కోర్టు ఈ కేసులో నిందితులు 38 మందికి మరణశిక్ష విధించింది. మరో పదకొండు మందికి మరణించే వరకు జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ నిందితులు గుజరాత్ హైకోర్టును ఆశ్రయించారు.

**అందరూ విద్యావంతులే..:** అయితే ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు అంతా విద్యావంతులే కావడం విశేషం. నిందితుల్లో డాక్టర్లు, ప్రొఫెసర్లు కంప్యూటర్ నిపుణులు ఉన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి నెట్వర్క్ నడుపుతున్న వీరిపై నేరాన్ని నిరూపించేందుకు పోలీసులు దాదాపు 1163 మంది సాక్షులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. వీరిలో 26 మంది సాక్షుల ప్రాణాలకు ముప్పు పొంచి ఉండడంతో వారి గుర్తింపును రహస్యంగా ఉంచి విచారించారు. ఈ క్రమంలో ప్రత్యేక కోర్టు ఇచ్చిన 7015 పేజీల సుదీర్ఘ తీర్పును అన్ని కోణాల్లో పరిశీలించిన హైకోర్టు.. ఇది అరుదైన వాటిల్లో కల్లా అత్యంత అరుదైన కేసు అని నిర్ధారిస్తూ ఉరిశిక్షను అమలు చేయాలని స్పష్టం చేసింది.

**పరిహారం ప్రకటన..:** మరోవైపు ఈ పేలుడు ఘటనలో మృతి చెందిన వారితోపాటు క్షతగాత్రులకు సైతం సాయాన్ని ప్రకటించింది న్యాయస్థానం. మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు, సాధారణ గాయాలైన వారికి లక్ష చొప్పున పరిహారం అందించాలని గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి లోపు బాధితులకు ఈ పరిహారాన్ని చెల్లించాలని సూచించింది. గత 18 సంవత్సరాలుగా న్యాయం కోసం, అయినవారిని కోల్పోయి పుట్టెడు దుఃఖంతో ఉన్న బాధిత కుటుంబాలకు గుజరాత్ హైకోర్టు ఎట్టకేలకు న్యాయం చేసింది. ఉగ్రవాద చర్యలను గట్టిగానే తిప్పి కొట్టినట్లు అయింది.

# జనసేనలోకి వంగవీటి రంగా కుమార్తె!

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే రంగా రాధా మిత్రమండలి ద్వారా యాక్టివ్ అయ్యారు ఆశా కిరణ్. త్వరలో పొలిటికల్ ఎంట్రీ ఇస్తారన్న ప్రచారం ఉంది. సరిగ్గా ఇదే సమయంలో ఆమె పవన్ కళ్యాణ్ తో భేటీ అవుతారన్న ప్రచారం పొలిటికల్ వర్గాలను హీట్ ఎక్కిస్తోంది. ఇటీవల వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా జనసేన అధినేత హోదాలో నివాళులు అర్పిస్తూ ప్రత్యేక ప్రకటన జారీ చేశారు పవన్ కళ్యాణ్. దీంతో వంగవీటి ఆశ కిరణ్ స్పందించి పవన్ కళ్యాణ్ ను కలిసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందుకు పవన్ సైతం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలో వీరి భేటీ కానున్నట్లు సమాచారం.

**రాష్ట్ర నాయకుడిగా ఎదిగి..**

1988లో దారుణ హత్యకు గురయ్యారు వంగవీటి మోహన్ రంగ. విజయవాడ కేంద్రంగా అణగారిన వర్గాల కోసం ఆయన అలుపెరగని పోరాటం చేశారు. తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు. అనతి కాలంలోనే ఒక రాష్ట్ర నాయకుడిగా ఎదుగుతున్న క్రమంలో దారుణ హత్యకు గురయ్యారు. కాపు సామాజిక వర్గం తమ ఆరాధ్య నాయకుడిగా భావించింది. తమ రాజకీయ ఆకాంక్ష వంగవీటి మోహన్రంగా నెరవేర్చుతారని భావించింది. ఆయన హత్యకు గురికావడంతో కాపులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ఇన్నాళ్లకు పవన్ కళ్యాణ్ రూపంలో కాపుల ఆకాంక్ష నెరవేరేంది. అందుకే వంగవీటి మోహన్ రంగ ఆశయాలను పవన్ కళ్యాణ్ ద్వారా తీర్చుకోవాలని కాపులు చూస్తున్నారు. అందుకు అనుగుణంగా అడుగులు వేస్తున్నారు.

**కొద్ది నెలల నుంచి కార్యక్రమాలు..**

కొద్ది నెలల కిందట రంగారాధ మిత్రమండలిని క్రియాశీలకం చేసేందుకు రంగంలోకి దిగారు వంగవీటి ఆషాకిరణ్. ఇటీవల రంగ జయంతి వేళ ఆశాకిరణ్ నివాళులు అర్పించారు. తన తండ్రి ఆశయాల సాధన కోసం పని చేస్తామని చెప్పారు. వంగవీటి రంగా పేరును జిల్లాకు పెట్టాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. తన తండ్రి అంత్యక్రియలు జరిగిన కృష్ణా నది తీరంలో.. రంగా స్మారక ఘాట్ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వీటిపై త్వరలోనే ఏపీ డిప్యూటీ సీఎం కలుస్తానని.. పవన్ కళ్యాణ్ తప్పకుండా పరిష్కార మార్గం చూపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే వీరి భేటీ జరగనుంది. ఆశ కిరణ్ జనసేనలో చేరుతారని గతంలో ప్రచారం నడిచింది. ఇప్పుడు తన తండ్రి కోసం పవన్ కళ్యాణ్ ను ఆమె కలుస్తుండడంతో.. ఆమె జనసేనలో చేరికకు సంబంధించిన అనుమానాలు నిజమయ్యేలా ఉన్నాయి. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# కొండా సురేఖ అలక!

(మొదటి పేజీ తరువాయి)

పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ప్రస్తుతం దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నారు సురేఖ. గతంలో ఓసారి నేరుగా రేవంత్ పైనే ఆరోపణలు చేశారు. తర్వాత తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని సర్దుబాటు చేసుకున్నారు. అయితే ఇప్పుడు తనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నట్లు తెలుస్తోంది.

**వరుస పరిణామాలతో..:** రాష్ట్ర క్యాబినెట్లో ఏకైక బీసీ మహిళా మంత్రిగా ఉన్నారు కొండా సురేఖ. తనను టార్గెట్ చేస్తూ.. తీవ్ర అవమానానికి గురి చేస్తున్నారనే భావనలు ఆమె ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలతో తీవ్రంగా కలత చెందిన ఆమె.. రాష్ట్ర నాయకత్వం తీరుపై నిరసిస్తూ హై కమాండ్ కు నేరుగా లేఖ రాసేందుకు సిద్ధపడినట్లు తెలుస్తోంది. ప్రధానంగా ఆమె స్టేషన్ ఘన్పూర్ రాజకీయాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి నడిపిస్తున్న వ్యూహాత్మక రాజకీయాలు ఆమెకు తలనొప్పిగా మారినట్లు సమాచారం. నియోజకవర్గంలో దేవాదాయ శాఖ పరిధిలోని కీలకమైన ప్రధాన దేవాలయాల అభివృద్ధిపై కడియం శ్రీహరి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న కొండా సురేఖను కనీసం సంప్రదించకుండా.. ఆమెకు సమాచారం ఇవ్వకుండానే కడియం శ్రీహరి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. స్టేషన్ ఘన్పూర్ లోని ప్రధాన ఆలయాల అభివృద్ధికి సమగ్ర మాస్టర్ ప్లాన్లు సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ను నేరుగా ఆదేశించారు. ఇది కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో తీవ్ర చర్చనీయాంసం అయింది.

**యాదాద్రి కమిటీ ఎంపికతో..:** ఇటీవల యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఎంపికలో కూడా కొండా సురేఖ పాత్ర లేదని తెలుస్తోంది. దేవాదాయ శాఖ పరిధిలోని కీలకమైన బోర్డు సభ్యుల నామినేషన్ల ప్రక్రియలో కనీస సంప్రదింపులు జరపలేదట. కేవలం సీఎంవో, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కొందరు కీలక నేతల సిఫారసులు ఆధారంగానే.. ఏకపక్షంగా బోర్డును ప్రకటించేసారని విమర్శలు వస్తున్నాయి. దేవాదాయ శాఖ మంత్రిగా ఉండి కూడా తనకు తెలియకుండానే.. తన శాఖలోని బోర్డు మెంబర్లు ఖరారు కావడంపై ఆమె తీవ్ర అసంతృప్తితో ఉన్నారని.. అందుకే క్యాబినెట్ సమావేశానికి సైతం హాజరు కాలేదని ప్రచారం జరుగుతోంది.

**గతం నుంచి విభేదాలు..:** వరంగల్ జిల్లా రాజకీయాలను శాసిస్తూ వచ్చారు కడియం శ్రీహరి. గతంలో నుంచి కడియం శ్రీహరి అంటే కొండ సురేఖ వర్గానికి పడదు. తాజాగా దేవాలయాల మాస్టర్ ప్లాన్ వివాదం, యాదాద్రి బోర్డు వ్యవహారం కొండ సురేఖలు ఆగ్రహం తెప్పించింది.. ఒక సీనియర్ నాయకురాలిగా, ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్నప్పటికీ.. తన పరిధిలోని నిర్ణయాలను ఇతరులు శాసించడంపై సురేఖ తీవ్ర అసహనంతో ఉన్నారు. అందుకే తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# కేటీఆర్ కుమారుడికి తీవ్ర గాయాలు!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ముక్కుకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్య సేవలు పొందుతున్నారు. ఈ ప్రమాదం పై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఆందోళన చెందాల్సిన పనిలేదని.. అది చిన్న గాయమేనని పేర్కొన్నారు. త్వరలో సాధారణ స్థితికి వస్తాడని చెప్పడంతో పార్టీ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి.

**మరో మూడు రోజులు ఆసుపత్రిలో..**

కేటీఆర్ చిన్న గాయమే అని చెప్పినప్పటికీ.. హిమాన్షు ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ గా చేరడంతో తీవ్రత ఎక్కువేనని భావిస్తున్నారు. సాధారణంగా చిన్నపాటి తగిలిన గాయాలకు ఔట్ పేషెంట్ విభాగంలో ప్రాథమిక చికిత్స చేసి పంపిస్తుంటారు. కానీ హిమాన్షు ను ఆసుపత్రిలో చేర్చి.. రెండు మూడు రోజులపాటు నిరంతరం పర్యవేక్షించాల్సి రావడం చూస్తుంటే గాయం తీవ్రత కాస్త ఎక్కువగా ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. జిమ్ లో కింద పడిన వేగానికి ముక్కు భాగంలో గట్టి దెబ్బ తగలడంతో స్వల్పంగా ఫ్రాక్చర్ లేదా రక్తస్రావం జరిగి ఉండవచ్చు అని భావిస్తున్నారు. ముక్కుతో పాటు ముఖానికి సంబంధించిన గాయాలు కావడంతో.. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతోనే వైద్యులు ఆయనను అబ్జర్వేషన్లో ఉంచినట్లు తెలుస్తోంది. అవసరం అనుకుంటే చిన్న సర్జరీ లేదా మైనర్ ప్రొసీజర్ చేసే అవకాశం ఉందనే ప్రచారం నడుస్తోంది.

**పార్టీ శ్రేణులు ఆందోళన..**

కేటీఆర్ కుమారుడు హిమాన్షు గాయపడ్డాడని తెలుసుకొని పార్టీ శ్రేణులు ఆందోళనకు గురయ్యాయి. వేగంగా కోలుకోవాలని సోషల్ మీడియాలో అభిమానులు పోస్టులు పెడుతున్నారు. ఆసుపత్రి వద్ద ఎలాంటి గందరగోళం జరగకుండా యాజమాన్యం చర్యలు చేపట్టింది. మరోవైపు హిమాన్షును తాత కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి వచ్చి పరామర్శించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు మేనత్త కవిత సైతం ఆరా తీసినట్లు సమాచారం. హిమాన్షు చాలా యాక్టివ్ గా ఉంటాడు. సమకాలీన అంశాలపై మంచి పట్టు ఉంది. అయితే చదువు పైనే పూర్తిగా దృష్టి పెట్టిన హిమాన్షు జిమ్ చేసే క్రమంలో గాయాలకు గురయ్యాడు.

# ఈటెల రాజేందర్ యూటర్న్!

కాళేశ్వరం ప్రాజెక్టు పై అధికార కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్ అన్నట్టు ఉంది పరిస్థితి. కాళేశ్వరం నుంచి తక్షణమే నీటిని ఎత్తిపోయాలని.. ఒక్కచోట బ్యారేజీ కుంగినంత మాత్రాన.. మొత్తం ప్రాజెక్టు నాశనమైందని ప్రచారం చేయడం సరి కాదంటూ భారత రాష్ట్ర సమితి వినిపిస్తున్న వాదనకు వంత పాడారు ఈటెల రాజేందర్. దీంతో కాషాయ పార్టీలో సైతం ఆందోళన మొదలైంది. కెసిఆర్ మానస పుత్రికగా ఈ మెగా ప్రాజెక్టు పై రాజేందర్ హఠాత్తుగా సాఫ్ట్ కార్నర్ ప్రదర్శించడం వెనుక రాజకీయం దాగి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. అయితే ఈటెల రాజేందర్ అభిప్రాయంతో బిజెపి రాష్ట్ర అగ్ర నాయకత్వం ఏకీభవించడం లేదు.. ఈటెల రాజేందర్ మాట్లాడిన కొద్దిసేపటికి బిజెపి సీనియర్ నేత రామచంద్రరావు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో కెసిఆర్ వ్యవహరించిన తీరును తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజం ఎత్తారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనేది తెలంగాణ ప్రజల పాలిట ఒక డ్రామేశ్వరం అని.. కెసిఆర్ కుటుంబం దోచుకోవడానికి కట్టిన ఏటీఎం లాంటిదని ఆయన కొట్టి పారేశారు. నిపుణుల నివేదికలను పక్కనపెట్టి.. కేవలం బిఆర్ ఎస్ మైలేజ్ కోసం మోటార్లు ఆన్ చేయాలని డిమాండ్ చేయడం మూర్ఖత్వం అవుతుందని స్పష్టం చేశారు. అయితే ఒకే అంశంపై ఎంపీ ఈటెల అలా.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అలా మాట్లాడటంతో కమలతలంలో సమన్వయ లోపం బయటపడింది.

**టిఆర్ఎస్ లోనే సుదీర్ఘకాలం**

ఈటెల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర సమితిలో సుదీర్ఘకాలం పనిచేశారు. కెసిఆర్ వెన్నంటి నడిచిన నాయకుల్లో మొదటి వారు. కెసిఆర్ సైతం రాజేందర్ కు చాలా రకాల అవకాశాలు కల్పించారు. కెసిఆర్ ప్రభుత్వంలో కీలక మంత్రిగా కూడా పనిచేశారు రాజేందర్. ఒకప్పటి తన బాస్ డిజైన్ చేసిన ప్రాజెక్టును పూర్తిగా తప్పు పట్టడానికి ఆయన అంతరాత్మ అంగీకరించలేదని చర్చ నడుస్తోంది. పైగా ప్రాజెక్టు నిర్మాణంలో ఆయన పాలుపంచుకున్నారు. ఇప్పటికే బీజేపీతో బిఆర్ఎస్ పొత్తు ఉంటుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దానిని ఎప్పటికప్పుడు ఖండిస్తూ వస్తోంది బిజెపి. కానీ ఇప్పుడు కెసిఆర్ కట్టిన ప్రాజెక్టుకు మద్దతుగా ఈటెల రాజేందర్ మాట్లాడడం మాత్రం పార్టీని డిఫెన్స్ లో పడేసింది. ఈటెల రాజేందర్ వ్యవహార శైలి పై రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వర్గాలు కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవల పరిణామాలు చూస్తే బిజెపిలో ఈటెల రాజేందర్ ఇబ్బందికర పరిస్థితులను నొప్పిస్తున్నారన్న టాక్ వినిపిస్తోంది. కాళేశ్వరంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి కేసీఆర్ను జైలుకు పంపాలని ఒకవైపు మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలు డిమాండ్ చేస్తున్నారు. ఈటెల రాజేందర్ మాత్రం ప్రాజెక్టును సమర్థించడం ఆయనకు మైనస్ అయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. ఎందుకంటే కేంద్ర మంత్రివర్గం రేసులో ఉన్నారు ఆయన. లేనిపోని వివాదాన్ని పార్టీపై నెట్టేందుకు అవకాశం కలిగింది. అందుకే ఈటెల రాజేందర్ తీరుపై భారతీయ జనతా పార్టీలో విమర్శలు వినిపిస్తున్నాయి.




# హైదరాబాద్ లో ప్రాంతీయ రగడ!

దీనిని తీవ్రంగా తప్పుపడుతున్నారు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ. తాజాగా ఆయన ట్విట్టర్ వేదికగా లాభనత్తారు ఈ అంశాన్ని. దీంతో ఇది కొత్త సమీకరణలకు కారణమయ్యే అవకాశం ఉంది. గుడిమల్కాపూర్ మార్కెట్ తరలింపు వివాదాన్ని సాకుగా తీసుకొని.. ఓవైసీ ఏకంగా నగరంలోని జోన్ల మధ్య వివక్ష అనే కొత్త నినాదాన్ని తెరపైకి తెచ్చారు. హైదరాబాద్ పాత నగరం సౌత్ పరిధిలోకి వస్తుంది. మోహిదీపట్నం- కార్వాన్ పరిసరాలు వెస్ట్ పరిధిలోకి వస్తాయి. అందుకే ఓవైసీ టార్గెట్ చేస్తూ ప్రభుత్వ యంత్రాంగం తీసుకుంటున్న నిర్ణయాలను ఉద్దేశపూర్వకంగానే.. ప్రాంతీయ సెంటిమెంట్ను రెచ్చగొడుతున్నారు.

**గత రెండేళ్లలో మార్పులు..**

గత రెండేళ్లలో జరిగిన పాలనాపరమైన మార్పులను గమనిస్తే.. ట్రాఫిక్ రద్దీ వికేంద్రీకరణ, శాంతిభద్రతల సమీక్ష, శివార్ల అభివృద్ధి పేరుతో ప్రభుత్వం కొన్ని కీలక శాఖ కార్యాలయాలను, విభాగాలను తరలించింది. ప్రధానంగా పాత నగరం, పశ్చిమ హైదరాబాద్ పరిధిలో దశాబ్దాలుగా ఉన్న కొన్ని కలెక్టరేట్ అనుబంధ విభాగాలు, వక్ఫ్ బోర్డ్ రీజనల్ విభాగాలు, కొన్ని పోలీస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులు, మార్కెటింగ్ శాఖకు చెందిన నోడల్ కార్యాలయాలను రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని కొత్త భవనాల్లోకి మార్చారు. నగరానికి తూర్పు, ఉత్తర దిశల్లో ఉన్న శివార్లకు మార్చారు. కేవలం పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం ఈ ప్రతిపాదనలు చేసింది. కానీ పాత నగరం తో పాటు ముస్లిం మైనారిటీలు ఎక్కువగా ఉండే వెస్ట్ హైదరాబాద్ పరిధికి దీనివల్ల ప్రాధాన్యం తగ్గుతుంది. ఇప్పుడు దానిని హైలెట్ చేస్తున్నారు ఓవైసీ.

**పట్టు చేజారుతుందని..**

దశాబ్దాలుగా హైదరాబాద్ లో ఎంఐఎం పట్టుకొనసాగుతోంది. పట్టు జారుతోందన్న భయంతోనే అసదుద్దీన్ ఓవైసీ ఈ అసంతృప్తిని తెరపైకి తెస్తున్నట్లు అర్థమవుతోంది. గడిచిన కొన్ని ఎన్నికలుగా ఐటి కారిడార్ విస్తరిస్తున్న వెస్ట్ జోన్ మోహిదీపట్నం, కార్వాన్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి పరిసరాలలో మారుతున్న డెమోగ్రఫీ ఆ పార్టీకి కొత్త సవాళ్లను విసురుతోంది. ఈ ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలు గుడిమల్కాపూర్ మార్కెట్ వంటివి శివార్లకు తరలిపోతే.. స్థానికంగా ఉండే మైనారిటీల ఆర్థిక మూలాలు దెబ్బతింటాయి. ఆయా నియోజకవర్గాల్లో ఎంఐఎం కు ఉన్న పట్టు పోతుంది. అందుకే ప్రభుత్వం కావాలనే సౌత్, వెస్ట్ హైదరాబాద్ లను నిర్లక్ష్యం చేస్తోంది అనే భావోద్వేగ అస్త్రాన్ని అసదుద్దీన్ ఓవైసీ ప్రయోగించినట్లు తెలుస్తోంది. దీనిని ప్రాంతీయ వివక్షగా చూపి వచ్చే గ్రేటర్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందాలన్నదే అసదుద్దీన్ ఓవైసీ స్కెచ్ అని అర్థం అవుతోంది. మరి దీనిని కాంగ్రెస్ ఎలా అధిగమిస్తుందో చూడాలి.



# గంజాయి గ్యాంగ్‌కు పోలీసుల గట్టి షాక్

## వారం వ్యవధిలోనే మరో ముఠా అరెస్ట్

## ఆరుగురు అదుపులోకి.. 4.3 కిలోల గంజాయి స్వాధీనం

## ముగ్గురు బాధితులు డీ-అడిక్షన్ కేంద్రానికి తరలింపు

**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 7:** మిర్యాలగూడ కేంద్రంగా సాగుతున్న గంజాయి అక్రమ రవాణాపై వన్‌టౌన్ పోలీసులు వరుసగా ఉక్కుపాదం మోపుతున్నారు. వారం క్రితం నాలుగు కిలోల గంజాయితో ఓ ముఠాను పట్టుకున్న పోలీసులు.. మంగళవారం మరోసారి మెరుపుదాడులు నిర్వహించి ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 4.3 కిలోల గంజాయి, సెల్‌ఫోన్లు, గంజాయిని చిన్న ప్యాకెట్లుగా విక్రయించేందుకు సిద్ధం చేసిన ఫ్లిప్ కవర్లను స్వాధీనం చేసుకున్నారు.వన్‌టౌన్ సీఐ ఎం. నాగభూషణరావు తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన కన్నెగంటి ఈశ్వర గోపీనాథ్ అలియాస్ నాని గంజాయి వ్యాపారాన్ని ప్రధానంగా నిర్వహిస్తున్నాడు. గతంలో సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో కేసులు నమోదైనా అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నట్లు గుర్తించారు.మిర్యాలగూడ గాంధీనగర్‌కు చెందిన ఎడవెల్లి సాయి, మహేష్ అలియాస్ గని, సూర్యాపేట జిల్లా గరిడేపల్లికి చెందిన మాచర్ల రాహుల్, నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నెకు చెందిన కందుల శ్రీరామ్, కోదాడ అజిత్‌నగర్‌కు చెందిన కుంచెం ధనుష్‌లతో కలిసి ఒడిశా నుంచి గంజాయిని తెప్పించి మిర్యాలగూడ, కోదాడ, సూర్యాపేట తదితర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఒడిశా నుంచి తీసుకొచ్చిన 4.3 కిలోల గంజాయిని మిర్యాలగూడ పట్టణంలోని అగ్రిగోల్డ్ వెంచర్స్ ప్రాంతంలో చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించేందుకు సిద్ధమవుతున్నారన్న సమాచారంతో పోలీసులు మెరుపుదాడి నిర్వహించారు. నిందితులను అదుపులోకి తీసుకుని గంజాయి, సెల్‌ఫోన్లు, ప్యాకింగ్ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.అదే కేసులో 2025 నుంచి పరారీలో ఉన్న నేరేడుచర్లకు చెందిన కణతి సాయిరాంను కూడా అరెస్టు చేసినట్లు సీఐ తెలిపారు.

**బానిసలకు చికిత్స..**

గంజాయి సేవనానికి బానిసలైన నేరేడుచర్లకు చెందిన బండి లాలయ్య, కోదాడకు చెందిన కొత్త రోహిత్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన కమలేష్‌లను బాధితులుగా గుర్తించి నల్లగొండలోని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలించినట్లు సీఐ నాగభూషణరావు తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించిన ఆయన.. గంజాయికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించి ప్రజలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు శ్రీను, వెంకటేశ్వర్లు, హుస్సేన్, రమేష్ పాల్గొన్నారు.

## డిఎస్పీ భీమ్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్

హైదరాబాద్: ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్ట్ అయిన డీఎస్పీ భీమ్‌రెడ్డికి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. భారీ ఎత్తున అక్రమాస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో ఏసీబీ అధికారులు ఆయన నివాసాలు, కార్యాలయాల్లో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ తనిఖీల్లో ఏకంగా రూ. 300 కోట్లకు పైగా విలువైన అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. దీంతో ఆయన్ను అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, కోర్టు ముందు హాజరుపరిచారు. కేసు తీవ్రతను పరిశీలించిన న్యాయస్థానం భీమ్‌రెడ్డికి 14 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ తీర్పునిచ్చింది. కోర్టు ఆదేశాల అనంతరం పోలీసులు ఆయన్ను గట్టి భద్రత నడుమ చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# ఒక్క డైరీతో అవినీతి అధికారి మటాష్!

కానీ మాధ్యమాల పుణ్యమా అని ఆ డైరీ సంస్కృతి కనుమరుగవుతోంది. ఓ పోలీస్ అధికారి మాత్రం ఎప్పటికప్పుడు డైరీ రాసుకుంటారు. అయితే అదే డైరీ ఆయన పాలిట శాపంగా మారింది. ఆయన చేసిన అవినీతికి సాక్ష్యంగా మారింది. మీరు చదివింది నిజమే.

**యాత్రలకు వెళుతూ..**

కొద్ది రోజుల కిందట వందల కోట్ల అక్రమ ఆస్తులతో డీఎస్పీ భీమ్ రెడ్డి అవినీతి నిరోధక శాఖకు పట్టుబడిన సంగతి తెలిసిందే. అయితే ఆయనను పట్టించింది మాత్రం ఆయన రాసుకున్న డైరీ. ఈ ఏడాది మే నెలలో భీమ్ రెడ్డి తన భార్యతో కలిసి యమునోత్రి, గంగోత్రి, కేదారినాథ్, బద్రీనాథ్ యాత్రకు వెళ్లారు. అయితే అక్కడ కొండ చర్యలు విరిగిపడి.. భక్తులు చనిపోతున్నారన్న వార్తలు చూసి భయపడిపోయారు భీమ్ రెడ్డి. యాత్రకు వెళ్లే ముందు తన ఇంట్లో కూర్చుని ఒక సుదీర్ఘమైన డైలీ రాసారు. ఒకవేళ తాను యాత్ర నుంచి సజీవంగా ఇంటికి రాకపోతే.. తాను సంపాదించిన ఆస్తులు వారసులకు దక్కవు అన్న భయంతో వాటి వివరాలను ఓ డైరీలో రాశారు. తాను అక్రమంగా సంపాదించిన ఆస్తులు ఎవరెవరి పేర్లు మీద ఉన్నాయి? ఎవరి దగ్గర ఉన్నాయి? ఇంకా ఎంత వసూలు కావాలి? ఎవరెవరికి అప్పులు ఇచ్చాం? వంటి విషయాలను ఆ డైరీలో రాశారు. ఒకవేళ తాము యాత్ర నుంచి తిరిగి



రాకపోతే ఆయా ఆస్తులను ఇద్దరు కొడుకులు ఎలా పంచుకోవాలో.. క్లియర్ కట్ ప్లాన్ ను ఆ డైరీలో రాశారు. అంతటితో ఆగకుండా ఆ డైలీ పేజీలను తన మొబైల్ తో స్కాన్ చేసి.. వాట్సాప్ ద్వారా కొడుకులకు పంపించారు.

**ఆయన భార్య గదిలో..**

కొద్ది రోజుల కిందట ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నారని మెగా పెట్టింది భీమ్ రెడ్డి పై ఏసీబీ. నార్సింగిలోని భీమ్ రెడ్డి విల్లాపై దాడి చేసినప్పుడు.. ఆయన భార్య గదిలో ఈ డైరీ, మొబైల్ ఫోన్లు దొరికాయి. ఈ కేసు విచారణలో ఏసీబీ ఎటువంటి కష్టం లేకుండా ముందుకు వెళ్లేందుకు దోహదం చేశాయి. డీఎస్పీ భీమ్ రెడ్డి డైరీ ఆధారంగా తనిఖీలు చేయగా.. మార్కెట్ విలువ ప్రకారం సుమారు 500 కోట్ల రూపాయలకు పైగా అక్రమ ఆస్తులు బయటపడ్డాయి. ఎంతో భక్తి శ్రద్ధలతో చార్ ధామ్ నుంచి సురక్షితంగా తిరిగి వచ్చారు భీమ్ రెడ్డి ఫ్యామిలీ.. కానీ ఆ డైరీ విషయం మరిచిపోయారు. అదే డైరీ ఏసీబీ అధికారుల కంటపడింది. భీమ్ రెడ్డికి శాపంగా మారింది.

# పీసీఆర్, అట్రాసిటీ చట్టాల అమలుపై ప్రత్యేక దృష్టి

## బాధితులకు సత్వర న్యాయం అందించాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సూచన




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, జూలై 7:** వివక్ష నిర్మూలన, పౌర హక్కుల పరిరక్షణకు రూపొందించిన పౌర హక్కుల పరిరక్షణ (పీసీఆర్) చట్టం--1955, ఎస్సీ, ఎస్టీలపై జరిగే అత్యాచారాల నివారణకు తీసుకొచ్చిన ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్ నిరోధక) చట్టం--1989లను కట్టుదిట్టంగా అమలు చేయడంలో ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) అన్నారు.మంగళవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పీసీఆర్ చట్టం--1955, ఎస్సీ, ఎస్టీ (పీఓఏ) చట్టం--1989 అమలుపై నిర్వహించిన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ త్రైమాసిక సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎస్సీ, ఎస్టీ బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.సమావేశంలో జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు, వివిధ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

# ఎడిటోరియల్



బుధవారం
8-7-2026



ఎన్నికల ముందు నేతలు ఇచ్చే హామీలన్నీ ఓట్ల కోసం అని ప్రజలు గుర్తించనంత వరకు ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతూనే ఉంటుంది. అధికారంలోకి వచ్చాక సొంత ఎజెండాతో సాగుతారు. ఓట్ల కోసం తప్ప ప్రజలపై లేదా రాష్ట్రం, దేశంపై ప్రేమతో ఏ రాజకీయ నాయకుడు పనిచేయరని గుర్తించాలి. ఎపిలో చంద్రబాబు జనాభా విషయంలో చేస్తున్న విన్యాసం ఇదే. కేవలం మైనార్టీ ఓట్లను గంపగుత్తగా లాగేసెం దుకు అధికా జనాభా కావాలి, పిల్లను కనండి, డబ్బులు ఇస్తాను అంటున్నారు. ముగ్గురు అంతకన్నా ఎక్కువ ఉన్నవారికి తక్షణం 5వేల సాయం ప్రకటించారు. మరి లోకేశ్ ఒక్క పిల్లాడితోనే ఎందుకు సరిపుచ్చాడు. ఆయనకు ఈ నియమం వర్తించదా? చంద్రబాబు ఇంట్లోనే ఈ పద్ధతి లేనప్పుడు రాష్ట్రానికి ఎందుకు అంటగట్టాలన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇందులో ఏదో మతలబు లేకుండా చంద్రబాబు ప్రకటించరని గుర్తించాలి. ఇకపోతే ఎపిలో అనేక సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. సాయికృష్ణ అనే వ్యక్తిని పోలీసులు తీసుకుని వెళ్లి మాయం చేస్తే అతీగతీ లేదు. ఓ చిన్నారి తప్పిపోతే దిక్కులేదు. రేప్‌లు జరుగుంతుంటే అడిగేవారు లేరు. కేవలం అమరావతి ఒక్కటే ఇప్పుడు లక్ష్యంగా బాబు పాలన సాగిస్తున్నాడు. ఇప్పటికే 33 వేల ఎకరాలు సేకరించినా ఇంకా భూమి కావాలంటూ రైతులను వేధిస్తున్నారు. భూములు ఇచ్చిన వారికి సక్రమంగా ప్లాట్లు ఇచ్చి వారిని సంతోషంగా ఉంచడం లేదు. కేవలం రియల్ వ్యాపారం లక్ష్యంగా బాబు పాలన సాగుతోందని వైసిపి ఆరోపణలు చేస్తోంది. ప్రశ్నించిన వారిని వేధింపులకు గురిచేస్తున్నారని జగన్ విమర్శలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరచిన పాలకులు అధికారంలోకి రాగానే తమ సొంత ఎజెండా అమలు చేస్తుంటారు. ఇలా ఎన్నికల సమయంలో ప్రజల ముందు ఎన్నో హామీలు ఇస్తారు. ఉద్యోగాలు, అభివృద్ధి, సంక్షేమం, మౌలిక సదుపాయాలు, అవినీతి నిర్మూలన వంటి అంశాలపై గొప్ప గొప్ప ప్రకటనలు చేస్తారు. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత వాటిలో చాలా హామీలు మరుగున పడిపోతాయి. అవినీతి అన్నది కేవలం ఉద్యోగులకే పరిమితం అయ్యింది. వారు లంచం తీసుకుంటే పట్టేస్తున్నారు. అలా పట్టుకుంటున్న వారి సంఖ్య ఒక్కశాతం కూడా ఉండదేమో. లంచం లేనిదే పని జరగడం లేదు. లంచాల కోసమే ఉద్యోగాలు ఇచ్చారేమో అనుకోవాలి. ఇకపోతే ఇప్పటికే దేశం అధిక జనాభాతో

## జనాభా పెరిగితే తట్టుకోగలమా?

సతమతం అవుతోంది. ఉన్న జనాభాకు సరిపడా తిండిపెట్టలేక పోతున్నాం. కనీస వసతులు కల్పించలేకపోతున్నాం. విద్య,వైద్యం అందించలేకపోతున్నాం. దేశం అభివృద్ధి చెందాలంటే కనీస వసతులు కలగాలి. పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. ప్రజలు కూడా తమ హక్కులతో పాటు బాధ్యతలను విస్మరించకూడదు. ఒకవైపు జవాబుదారీ పాలన, మరోవైపు బాధ్యతగల పౌరసమాజం ఉంటేనే నిజమైన ప్రగతి సాధ్యమవుతుంది. మనం ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే, పాలిస్తే నష్టపోయేది రాష్ట్రమే. నష్టం జరిగేది ప్రజలకే తప్ప పాలకులకు కాదు. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా ఎదిగింది. 145 కోట్ల జనాభాతో సతమతమవుతోంది. యువశక్తి, సహజ వనరులు, మేథో సంపత్తి, సాంకేతిక నైపుణ్యం వంటి అనేక బలాలు మనకు ఉన్నా, అడుక్కు తిన్నట్లుగా ప్రజల జీవితాలు సాగుతున్నాయి. విద్య, ఆరోగ్యం, పారిశుద్ధం, పర్యావరణం వంటి విషయాల్లో వెనకబడి ఉన్నాం. అవినీతి ఊడలు దిగుతోంది. దీనికి కారణం కేవలం పాలకుల వైఫల్యమే కాదు, ప్రజల నిర్లక్ష్యం కూడా ఓ కారణంగా చూడాలి. మనకెందుకులే అనుకుంటే ఇలాగే సాగదీస్తారు. దేశాభివృద్ధి అంటే కేవలం ప్రభుత్వ పథకాలు, భారీ ప్రాజెక్టులు మాత్రమే కాదు. ప్రతి పౌరుడి బాధ్యతా యుతమైన పాత్ర పోషించాలి. ప్రజాస్వామ్య దేశంలో పౌరస్పృహ లేకపోతే పాలకులు మనలను

ఏమారుస్తారని గుర్తించాలి. ప్రజల సమస్యల కంటే రాజకీయ ప్రయోజనాలు, అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్న తీరును చూస్తున్నాం. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తరహా పాలన సాగుతోంది. ఆదాయాలను మించి ఖర్చు చేస్తున్నారు. రాజకీయ నేతల జీత భత్యాలు తడిసి మోపెడు అవుతున్నాయి. సంపాదనే ధ్యేయంగా కొందరి పాలకుల ప్రధాన లక్ష్యంగా మారుతోంది. ప్రజాస్వామ్యంలో అధికారాన్ని ప్రజలే ఇస్తారు. కాబట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయడం పాలకుల విధి. ప్రభుత్వాలు పారదర్శకంగా వ్యవహరించాలి. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయరాదు. కానీ నిత్యం జరుగుతున్నది దుర్వినియోగం తప్ప మరోటి కాదు. ప్రజల సమస్యలను వినడం, తెలుసుకోవడం, అభివృద్ధి ఫలాలు అందరికీ చేరేలా చూడడం అన్నది జరగడం లేదు. పాలనలో జవాబుదారీతనం లేకుండా పోతోంది. ఎన్నికల రోజున బలవంతంగా ఓటు వేసి ఐదేళ్లు మౌనంగా ఉండటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇది మన కర్తవ్యాన్ని విస్మరించయడమే అవుతుంది. ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రభుత్వ పనితీరును పరి శీలించడం, తప్పులను ఎత్తి చూపడం, మంచి కార్యక్రమాలను ప్రోత్సహించడం ప్రతి పౌరుడు బాధ్యతగా గుర్తించాలి. అధిక జనాభాతో సతమతం అవుతున్న మనం కనీస సౌకర్యలు లేనప్పుడు జనాభాను పెంచాలన్న పిలుపును వ్యతిరేకించాలి. ఉన్న పౌరులకు ఎలాంటి సౌకర్యాలు ఇస్తున్నారో అడగాలి. గర్భిణీలకు కనీస డెలివరీ సరిపడా ఆస్పత్రులు, వసతులు లేవన్న విషయం పాలకులకు గుర్తు చేయాలి. జనాభా పెరుగుదల అనర్థ హేతవు తప్ప అభివృద్ధి కాదని గుర్తిస్తే మంచిది.

## సమకాలీన సమాజం - నైతిక విలువల క్షీణత

**ఈ సృష్టి అత్యంత సుందరమైనది కాలంతో నిమిత్తం లేకుండా మానవాళి పలవరిస్తున్న ఆశావాద సూక్తి ఇది. ఉషస్సంధ్యలో ఉదయించే భాస్కరుడి కిరణాలు, పచ్చటి తివాచీ పరిచినట్లుండే క్షేత్రాలు, పసిపిల్లల నిష్కల్మషమైన చిరునవ్వులు మనస్సును ఆహ్లాదంతో నింపివేస్తాయి. కానీ, అదే సమయంలో నాణేనికి ఉన్న మరో వైపును పరిశీలిస్తే, సమకాలీన సమాజంలో హృదయవిదారక దృశ్యాలు సైతం ఆవిష్కృతమవుతాయి. ఆకలి కోరల్లో చిక్కుకుని అలమటిస్తున్న అభాగ్యులైన బాలలు, వృద్ధాప్యంలో రోడ్లపై నిస్సహాయ స్థితిలో పడి ఉన్న వృద్ధులు, అనుదినం ఏదో ఒక రూపంలో అన్యాయానికి, అణచివేతకు గురవుతున్న మహిళల ఆర్తనాదాలు విన్నప్పుడు మనస్సాక్షి ఉన్న ప్రతి ఒక్కరి గుండె ద్రవించిపోతుంది.**



ఈ తరుణంలోనే మేధోవలయాల్లో ఒక తీవ్రమైన ప్రశ్న ఉదయిస్తుంది అసలు ఈ జగత్తు నిజంగానే సౌందర్యభరితమైనదా? లేక మన చుట్టూ ఉన్న కఠోర వాస్తవాలను విస్మరించి, మనం కేవలం చూడాలనుకుంటున్న సానుకూల అంశాలనే చూస్తూ భ్రమపడుతున్నామా? ఈ సామాజిక సత్యాన్వేషణ ప్రతి ఒక్కరినీ తీవ్రంగా ఆలోచింపజేస్తుంది.ప్రకృతి సూత్రాలు ఎల్లప్పుడూ నిష్పక్షపాతంగా, సమదృష్టితోనే వ్యవహరిస్తాయి. భాస్కరుడు సర్వమానవాళికి ఒకే రీతిన వెలుగును ప్రసాదిస్తాడు, వరుణ దేవుడు కులమతాల భేదం లేకుండా అందరిపైనా సమంగా వర్షిస్తాడు. అయితే, మనుషులు తాత్కాలిక స్వార్థంతో నిర్మించుకున్న సామాజిక ఆకృతిలో మాత్రం అగాధమైన అసమానతలు, తీవ్ర వైరుధ్యాలు స్పష్టంగా గోచరిస్తాయి. కుల, మత, వర్గ, ఆర్థిక అంతరాలు మానవ సంబంధాల మధ్య పటిష్టమైన గోడలను నిర్మిస్తున్నాయి. ఒకవైపు విలాసవంతమైన భవనాల్లో, ఆధునిక సదుపాయాలతో అపరిమితమైన జీవితాన్ని గడిపేవారు కొందరైతే, మరోవైపు కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డకు కూడా నోచుకోక నరకయాతన అనుభవించే నిర్భాగ్యులు కోకొల్లలు. ఈ సామాజిక అసమతుల్యతను గమనించినప్పుడు ప్రగతిశీల ప్రపంచం అందమైనది అనే భావన కేవలం ఒక ఊహాజనిత భ్రమ లేదా కల్పనగా మాత్రమే తోస్తుంది.

కానీ, ఈ విశ్లేషణను మరింత లోతుగా పరిశీలిస్తే, ప్రపంచంలోని అసలైన సౌందర్యం కేవలం బాహ్య భౌతిక పరిస్థితులలో గాక, మనుషుల అంతఃకరణంలో, వారి ఉదాత్తమైన మనస్సుల్లో దాగి ఉంటుందని స్పష్టమవుతుంది. ఒక జనని తన బిడ్డను అపారమైన వాత్సల్యంతో లాలించే క్రమంలో, ఒక అపరిచిత వ్యక్తి ప్రాణాపాయంలో ఉన్న మరొకరికి తక్షణమే సాయం అందించే నిస్వార్థ క్షణంలో, ఒక గురువు తన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం అహర్నిశలు పడే తపనలో ఇటువంటి అమూల్యమైన మానవీయ పరిమళాలు పరిమళించినప్పుడే ఈ సృష్టికి నిజమైన సార్థకత, శాశ్వత సౌందర్యం చేకూరుతాయి.సమాజంలోని యదార్థ స్థితిని కప్పిపుచ్చడం ఎవరికీ సాధ్యం కాదు. ప్రస్తుత ఆధునిక సమాజంలో అవినీతి, హింస, విపరీతమైన స్వార్థం, అసూయ వంటి నైతిక రుగ్మతలు సామాజిక వేళ్లను సైతం కుళ్ళిపోయేలా చేస్తున్నాయి. నిత్యం వార్తాపత్రికలలో వస్తున్న కథనాలను పరిశీలిస్తే అమాయక మహిళలపై జరుగుతున్న అమానుష అఘాయిత్యాలు, పసిపిల్లలపై సాగుతున్న దాడులు, కన్నవారిని రోడ్డున పడేసే వృద్ధుల నిర్లక్ష్య ఉదంతాలు, స్వార్థ ప్రయోజనాల కోసం జరుగుతున్న అపరిమిత పర్యావరణ విధ్వంసం వంటి దారుణ ఘటనలు మానవత్వాన్ని తీవ్రంగా కలచివేస్తున్నాయి. భౌతిక సుఖాలు, డబ్బు, రాజకీయ అధికారం కోసం తోటి మానవులను నిర్దాక్షిణ్యంగా మోసం చేయడం, రక్తసంబంధాలను సైతం వ్యాపార లావాదేవీలుగా మార్చుకోవడం చూస్తుంటే, మానవ సమాజంలో నైతిక విలువల క్షీణత ఏ స్థాయికి చేరిందో అర్థమవుతుంది.మరోవైపు, సాంకేతిక పరిజ్ఞానం శరవేగంతో అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనుషుల మధ్య భావోద్వేగ దూరం ఆందోళనకరంగా పెరుగుతోంది. డిజిటల్ యుగంలో, సోషల్ మీడియా వేదికలపై వేలాది మంది స్నేహితులు ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికీ, నిజ జీవితంలో మనస్సు విప్పి మాట్లాడుకోవడానికి, ఆత్మీయతను పంచుకోవడానికి ఒక్కరు కూడా కరువవుతున్నారు. దీనివల్ల ఒంటరితనం, మానసిక ఒత్తిడి సమస్యలు ముఖ్యంగా యువతను పట్టి పీడిస్తున్నాయి. ఇటువంటి దయనీయమైన సామాజిక పరిస్థితులను చూసినప్పుడు అందమైన ప్రపంచం అనే పదం ఒక వ్యంగ్యాస్త్రంగా అనిపించక మానదు.అయినప్పటికీ, నిరాశాజనకమైన ఈ చీకటి నీడల మధ్య కూడా ఎక్కడో ఒకచోట ఆశావాహ దృక్పథం, వెలుగు రేఖలు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రకృతి వైపరీత్యాలు, భారీ విపత్తులు సంభవించినప్పుడు మనుషులు తమ మధ్య ఉన్న కులమత సంకెళ్లను, ప్రాంతీయ విభేదాలను పూర్తిగా పక్కనబెట్టి, మానవత్వమే పరమావధిగా ఒకరికొకరు బాసటగా నిలవడం మనం నిత్యం చూస్తూనే ఉన్నాం. అలాగే, ప్రపంచాన్ని వణికించిన మహమ్మారి సంక్షోభ సమయంలో వైద్యులు, పోలీసులు, స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన సాధారణ పౌరులు ప్రదర్శించిన ప్రాణత్యాగాలు, అద్భుతమైన సేవాభావం నేటికీ మానవాళి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవి.దేశవ్యాప్తంగా అనేక స్వచ్ఛంద సేవా సంస్థలు అనాథలకు, నిరాశ్రయులైన వృద్ధులకు, వికలాంగులకు నిరంతరం అండగా నిలుస్తూ సమాజానికి కొత్త ఆశను కల్పిస్తున్నాయి. నవతరం యువత సైతం కేవలం కెరీర్ కే పరిమితం కాకుండా సామాజిక బాధ్యతను గుర్తెరిగి, పర్యావరణ పరిరక్షణ, అక్షరాస్యత వ్యాప్తి వంటి సామాజిక హిత కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం ఒక గొప్ప శుభపరిణామం. ఈ పరిణామాలు ఒక పరమ సత్యాన్ని నిరూపిస్తున్నాయి ఈ ప్రపంచం సంపూర్ణంగా దుష్టత్వంతో నిండినది కాదు, అలాగని సంపూర్ణంగా సాధుత్వంతో కూడినదీ కాదు. ఇది నిశ్చయంగా మంచి చెడుల అద్భుత మిశ్రమం. మన చుట్టూ ఉన్న సమాజంలో ఏ అంశం ఎక్కువగా ప్రాధాన్యత సంతరించుకుంటుంది అనేది పూర్తిగా మనం ఎంచుకునే దృష్టికోణం మీద, ఆచరణలో మనం తీసుకునే వివేచనాత్మక చర్యల మీద మాత్రమే ఆధారపడి ఉంటుంది.ఒక ఉత్తమమైన, సుందరమైన సమాజ స్థాపనను కాంక్షించడం ప్రతి పౌరుడి హక్కు. కానీ దాన్ని కేవలం ఆశించడమో, ఉపన్యాసాలకే పరిమితం చేయడమో సరిపోదు. ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతను మనస్ఫూర్తిగా గుర్తించాలి. కుటుంబ వ్యవస్థ నుంచే మార్పు మొదలు కావాలి. ఇళ్లలో పిల్లలకు కేవలం మార్కుల కోసం కాకుండా, పరుల పట్ల కరుణ, మానవత్వం, స్త్రీల పట్ల గౌరవం వంటి నైతిక విలువలను ప్రాథమిక దశ నుంచే నేర్పించాలి. సమాజంలో చట్టాలు, ప్రభుత్వ పాలనా వ్యవస్థలు అవినీతి రహితంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో నడిచేలా పౌర సమాజం నిరంతరం జాగరూకతతో వ్యవహరించాలి. నాణ్యమైన విద్య, సామాజిక అవగాహన సదస్సుల ద్వారా సమాజంలో వేళ్లూనుకున్న మూఢనమ్మకాలను, దురాచారాలను సమూలంగా రూపుమాపేందుకు సమష్టిగా కృషి చేయాలి.సమగ్రంగా పరిశీలిస్తే, ఈ ప్రపంచం అందమైనది అనే వాక్యం పూర్తిగా అసత్యమూ కాదు, సంపూర్ణ సత్యమూ కాదు. అది మన ముందున్న ఒక గొప్ప సవాలు, అద్భుతమైన అవకాశం. మనం నిత్య జీవితంలో ఎంచుకునే ప్రతి సత్కార్యం, ఇతరులతో పంచుకునే ప్రేమ, ఆర్తుల పట్ల చూపే అపారమైన కరుణ ఈ సమాజాన్ని నిరంతరం పునర్నిర్మిస్తూ, మరింత అందంగా మారుస్తాయి.సమాజంలోని చీకటిని తిట్టుకుంటూ కాలం వృథా చేయడం కంటే, మన వంతుగా ఒక చిన్న జ్ఞాన దీపాన్ని, సేవా దీపాన్ని వెలిగించడం ఎంతో శ్రేయస్కరం.ఆ దీపాల వెలుగే రేపటి తరాలకు ఒక సుస్థిరమైన, శాంతియుతమైన, నిజంగా అందమైన ప్రపంచాన్ని బహుమతిగా ఇవ్వగలదు. ముగింపుగా చెప్పాలంటే, ఈ జగత్తును సుందర నందనవనంగా మార్చే గురుతర బాధ్యత కేవలం పాలకులదో, ఎవరో ఒకరిదో కాదు అది మనందరి ఉమ్మడి సామాజిక బాధ్యత.




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## అయోధ్య చోరీలో కీలక ఆధారలు సేకరణ

### కరెన్సీని జేబులు, బూట్లల్లో దాచుకుని తరలింపు

### 70సార్లు దొంగతనం..చూసీచూడనట్లుగా అధికారులు

### సిసి టివి ఫుటేజ్ ఆధారాలను సుకరించిన సిట్



అయోధ్య,జూలై7: అయోధ్య రామ మందిర విరాళాల చోరీ కేసులో కీలక ఆధారాలను సేకరించినట్లు సిట్ వెల్లడించింది. ఈ విషయంపై యూపీ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఏప్రిల్ 27 నుంచి జూన్ 5 వరకు విరాళాల లెక్కింపు చేపట్టిన వ్యక్తుల్లో కొందరు డబ్బులు అపహరించినట్లు సీసీటీవీ దృశ్యాల్లో తేలిందని పేర్కొంది. ఈ 39 రోజుల్లో లెక్కించే సమయంలో కొంతమంది సిబ్బంది కరెన్సీ నోట్ల కట్టలను, చిల్లరను తమ దుస్తులు, జేబులు, బూట్లలో దాచిపెట్టినట్లు సీసీటీవీ రికార్డుల్లో కనిపించిందని తెలిపింది. డబ్బును సిబ్బంది దొంగలిస్తున్నట్లు చూసిన కొందరు అధికారులు కూడా వారిని ఆపడానికి ప్రయత్నించలేదని సిట్ పేర్కొంది. నిందితులు దాదాపు 70 సార్లు దొంగతనాలకు పాల్పడినట్లు అధికారులు వెల్లడించారు. దర్యాప్తులో భాగంగా ట్రస్ట్ సభ్యులు, బ్యాంకు అధికారులు, భద్రతా సిబ్బంది, లెక్కింపు సిబ్బందిని విచారించామన్నారు. వారి వాంగ్మూలాల ప్రకారం ఏప్రిల్ 27కి ముందు కూడా విరాళాల చోరీ జరిగి ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. పాత సీసీటీవీ ఫుటేజ్ అందుబాటులో లేకపోవడంతో ఈ విషయంలో ఆధారాలు సేకరించడం సవాలుగా మారిందన్నారు. మరిన్ని వివరాలు తెలుసుకునేందుకు ఐదేళ్ల ఖాతాలను రీఆడిట్ చేస్తున్నామని.. బ్యాంకు రికార్డులు, విరాళాల పత్రాలు, ఆలయ నిర్మాణ వ్యయాలు, బంగారం, వెండి వస్తువులతో సహా అన్ని ఆర్థిక లావాదేవీల రికార్డులు పరిశీలిస్తున్నామని తెలిపారు. దర్యాప్తులో భాగంగా ఆలయంలో భద్రతా తనిఖీలు, బయోమెట్రిక్ హాజరు, డిజిటల్ పరికరాలపై పరిమితులు, సీసీటీవీ పర్యవేక్షణ వంటి చర్యల్లో అనేక లోపాలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ లోపాలను వినియోగించుకుని నిందితులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. విలువైన కానుకల నిర్వహణ, డాక్యుమెంటేషన్, తూకం వేయడం వంటి వాటిల్లోనూ పలు విధానపరమైన లోపాలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ కేసులో అవినాష్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుష్ మిశ్రా, మనీష్ కుమార్ యాదవ్, కరుణెళిష్ పాండే, రామశంకర్ మిశ్రాలకు ప్రమేయం ఉన్నట్లు నిర్ధరించారు. సీసీటీవీ దృశ్యాల్లో అవినాష్ శుక్లా, మనీష్ కుమార్ యాదవ్‌లు పలుమార్లు నగదు, నగలను అపహరిస్తున్నట్లు రికార్డ్ అయ్యిందని పేర్కొన్నారు.

## తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ - యూజింగ్ టెక్నాలజీ

# దిశగా తెలంగాణ పోలీస్...

### బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలి.. సమీక్ష సమావేశంలో డీజీపీ సివి. ఆనంద్



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** 'తెలంగాణ స్మార్ట్ పోలీసింగ్ - యూజింగ్ టెక్నాలజీ' అనే లక్ష్యంతో పోలీస్ అధికారులు ముందుకు సాగాలని రాష్ట్ర డీజీపీ సివి. ఆనంద్ అన్నారు. ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా మంగళవారం జిల్లాలో శాంతిభద్రతలు, నేర నియంత్రణపై ఎస్పి కాన్ఫిరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించారు. నేరాల నియంత్రణలో పకడ్బందీ చర్యలు, బేసిక్ పోలిసింగ్ పై దృష్టి, కీలక సంస్కరణలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ...పోలీస్ యూనిఫామ్ ధరించటం అదృష్టంగా భావించి..ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యంగా పోలీస్ సిబ్బంది పని చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని కోట్ల మంది జనాభాలో కేవలం 0.16 శాతం మందికే ఈ అవకాశం లభిస్తుందని చెప్పారు. ఆ గౌరవాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీసు అధికారి ప్రజల సేవకు అంకితం కావాలన్నారు. బేసిక్ పోలిసింగ్ పై దృష్టి పెట్టాలని, రాత్రి గస్తీని మరింత బలోపేతం చేసి ఆస్తి నేరాలను అరికట్టాలన్నారు చట్టం అనేది సామాన్యులకు రక్షణ కవచంలా అండగా ఉండాలని, కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు.అదేవిదంగా సివిల్, భూ వివాదాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ జోక్యం చేసుకోవద్దని,లిస్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇసుక, మట్టి మాఫియా, రౌడీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జఙచీూ 3.0, హాక్ ఐ 3.0, టీజీ కాప్స్ 3.0 వంటి సాంకేతిక వేదికలను సమర్థంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఇకపై ఎఫెక్టివ్ పోలీసింగ్, స్మార్ట్ పోలీసింగ్ సమాజ శ్రేయస్సు, ప్రజలకు భరోసా ఇచ్చే దిశగా తెలంగాణ పోలీస్ ముందుకు సాగుతోందని, ఇందుకు గాను ఆధునిక టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సీసీ కెమెరాలు, డేటా అనలిటిక్స్, సాక్ వ్యవస్థలతో, నేరాల నియంత్రణను మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రదానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై కఠినంగా వ్యవహరిస్తామని డీజీపీ స్పష్టం చేశారు. ప్రస్తుతం మావోయిస్టుల కంటే గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఇప్పటికే ఈగల్ పోలీసు బృందాలు గంజాయి సరఫరా, రవాణా మూలలను కట్టడికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. "మాదకద్రవ్యాలపై యుద్ధం చేయాలి.. భావితరాలను కాపాడాలి" అని స్పష్టం చేశారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై పీడీ యాక్ట్ వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ఛాలెంజ్ గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మారుతున్న పరిస్థితుల్లాగే నేరాలు జరుగుతున్న విధానం కూడా మారిందని, నేరగాళ్లు సైతం కొత్త కొత్త టెక్నాలజీని అనుసరిస్తూ నేరాలు చేస్తున్నారని, ఇది పోలీసులకు సవాలుగా మారిందన్నారు. ఇందులో విద్యావంతులు ఎక్కువ నష్టపోతున్నారని అన్నారు. తెలంగాణలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి పోలీసు యంత్రాంగం, ప్రత్యేక విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. వాహనదారులు వేగ పరిమితులు పాటించాలని, ముఖ్యంగా ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం తప్పనిసరి అని డీజీపీ స్పష్టం చేశారు. మద్యం తాగి వాహనాలు నడపడం, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు."అరైవ్ అలైవ్, డిఫెన్సివ్ డ్రైవింగ్ అవగాహన కార్యక్రమాల ద్వారా రోడ్డు ప్రమాదాలు తగ్గయని అన్నారు. రోడ్డు భద్రత కోసం ఈగల్ తరహాలో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో నమోదవుతున్న నేరాల ధోరణులను, వాటిలో ఉన్న లోపాలను డీజీపీ సమగ్రంగా విశ్లేషించి, దర్యాప్తు నాణ్యత, సత్వర విచారణ, సాంకేతిక వినియోగం, ప్రజల భాగస్వామ్యం పెంపుదల ద్వారా మరింత సమర్థవంతమైన పోలీసింగ్ అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం పోలీస్ కమిషనర్ జిల్లా పోలీసింగ్, నేరాల ధోరణులు, సాంకేతిక ఆధారిత పోలీసింగ్, ట్రాఫిక్ నిర్వహణ, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ తదితర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. మాదకద్రవ్యాల నియంత్రణలో భాగంగా 2026లో 1,700 కిలోల గంజాయి, 2025లో సుమారు 4,000 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పోలీస్ కమిషనర్ వివరించారు. ఈ సమావేశంలో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఈగల్ ఫోర్స్ ఎస్పీ గిరిధర్, అడిషనల్ డీసీపీలు రామానుజం, కుమారస్వామి, విజయబాబు,ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతి రెడ్డి, సారంగపాణి, మహేష్, శ్రీనివాసులు, సర్వర్, సత్యనారాయణ, సుశీల్ సింగ్, నర్సయ్య పాల్గొన్నారు.



### ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

#### ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం: మస్కూరి రాజేష్ మాదిగ..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ?శేరిలింగంపల్లి నియోజకవర్గం ఖాజాగూడాలో మస్కూరి రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జెండాను ఆవిష్కరించి, ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని రాజేష్ మాదిగ తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి కార్యకర్త ఉద్యమ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్, కన్వీనర్లు ప్రేమ్, నరేష్, రాజు, శ్రీనివాస్, పింటూ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని పరామర్శించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్, జూలై 07 (క్రైమ్ మిర్రర్):** వరంగల్ కన్నెపల్లి రిజర్వాయర్ పర్యటనకు వెళ్తున్న నేపథ్యంలో మార్గమధ్యలో జరిగిన ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ లోని నివాసంలో వారిని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి యొక్క యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా కాసు గణేష్



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉన్ని పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల్లోచిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాసు గణేష్ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం మన గ్రామానికి ఎంతో గర్వకారణంఅలాగే నూతన కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు అధ్యక్షుడు: కాసు గణేష్ (గుండ్రాంపల్లి) , ఉపాధ్యక్షుడు: కంకల బీరయ్య (ఎల్లంబావి),కార్యదర్శి: కొండె వెంకటేష్ (ఏపూర్), కోశాధికారి: దిందే ఆదవయ్య (కాట్రేవు)డైరెక్టర్లు కంకల బుగ్గమ్మ (గుండ్రాంపల్లి),బండ కేతమ్మ (గుండ్రాంపల్లి), వస్పరి జహంగీర్ (అంతమ్మగూడెం) , కొండె మహేష్ (వేలిమినేడు) ,బాలం జంగయ్య (ఎల్లంబావి) నూతన అధ్యక్షుడు కాసు గణేష్ , కార్యవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ నాయకత్వంలో సంఘం మరింత అభివృద్ధి చెంది సభ్యుల సంక్షేమానికి ఆదర్శంగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.




### వోపా మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో విద్యార్థుల కు ప్రతిభ పురస్కారాలు



**కూకట్ పల్లి, జూలై 07 (క్రైమ్ మిర్రర్):** పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 200 మంది విద్యార్థులకు ఆర్యవైశ్య ఆఫీషియల్స్ ఉ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) మేడ్చల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి సతీష్ ల ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా , కోలేటి దామోదర్ , గండే సుధాకర్, కల్వ సుజాత , ఉప్పల వెంకటేష్, ఉప్పల శ్రీనివాస్, ఉప్పల శారద , నిలోఫర్ బాబూరావు , విశిత జ్యువెలర్స్ ఆనంద్ , మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరిరావు, పవన్ గుప్తా పాల్గొని విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. అనంతరం అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని కృషి చేయాలని, విద్యతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా అవోపా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు మాట్లాడుతూ, ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం అవోపా యొక్క ప్రధాన లక్ష్యమని తెలిపారు. గత పది రోజులుగా రాత్రింబవళ్లు శ్రమించి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మేడ్చల్ జిల్లా కోర్ టీమ్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లిపెద్ది శంకర్ , ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్ , ఆర్థిక కార్యదర్శి కందికొండ శ్రీనివాస్, అదనపు ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కట్టా రవికుమార్ , మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప , హైదరాబాద్ జోన్ నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, ప్రముఖులు, దాతలు, సభ్యులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595


## ఘనంగా అశ్వంత్ కుమార్ జన్మదిన వేడుకలు

### నేటి బాలురే రేపటి భావి భారత పౌరులు

### బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి, జూలై 07 (క్రైమ్ మిర్రర్):** నేటి బాలురే రేపటి భావి భారత పౌరులని బి.ఆర్.ఎస్.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ అన్నారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం వెంకటేశ్వర్ నగర్ డివిజన్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కూకట్ పల్లి బి ఆర్ ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ రెడ్డి సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు సమక్షంలో పాఠశాలకు వంట సామాగ్రి, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, సత్యనారాయణ, లక్ష్మీ నరసయ్య, సోమేష్, సాయి, రమేష్, రమణ, నరేందర్, ప్రసాద్, మారుతి, రాకేష్, రాజు, అనిల్, దీపు తదితరులు పాల్గొన్నారు. ఎస్ నాయకులు సతీష్ అరోరా సమక్షంలో పాఠశాలకు వంట సామాగ్రి, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల స్ఫూర్తితో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతి ఒక్క విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు మాచర్ల భద్రయ్య, సత్యనారాయణ, లక్ష్మీ నరసయ్య, సోమేష్, సాయి, రమేష్, రమణ, నరేందర్, ప్రసాద్, మారుతి, రాకేష్, రాజు, అనిల్, దీపు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య విషయం చోరీ కాదు రాజకీయ కుట్ర...!

## రాజకీయ స్వార్థంతోనే ప్రతిపక్షాల ఆరోపణలు...బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** పెగడపెల్లి:రాజీవ్ గాంధీ రామజన్మ భూమి కోసం శిలాన్యాస్ చేశారని బిజెపి ఆర్థికంగా ,రాజకీయంగా ఎదగడానికి బిజెపి రాముని పేరు వాడుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.అయోధ్య రామ మందిరం విషయంలో 200 కోట్లు అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ స్వార్థంతో భక్తులలో అయోమయం సృష్టించడానికి మాత్రమేనని రాముడు లేడు రామాయణం లేదు అంతా మిథ్య అంటూ సుప్రీంకోర్టులో వందలాది అఫిడవిట్లు దాఖలు చేసిన కాంగ్రెస్ పార్టీకి అయోధ్య రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదని అన్నారు. గతంలో రాముడు ఒక కల్పిత పాత్ర అని ఆయన అసలు లేనే లేడని రామ మందిర నిర్మాణాన్ని దశాబ్దాల పాటు అడ్డుకున్న పార్టీలు ఇప్పుడు హిందువుల విశ్వాసాల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నరేంద్ర మోడీ,అమిత్ షా,యోగి ఆదిత్యనాథ్ ల నేతృత్వంలో కోట్లాది హిందువుల శతాబ్దాల కల నెరవేరితే కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు చేస్తూ హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ఒకపక్క ఏ చిన్న లోపం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ చౌకబారు విమర్శలు చేయడం సరికాదన్నారు. సమగ్ర దర్యాప్తు కొరకు ప్రభుత్వం సిట్ ను ఏర్పాటు చేసిందని విచారణ పారదర్శకంగా నిష్పక్షపాతంగా జరగాలనే ఉద్దేశంతో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చెంపత్ రాయ్ మరియు ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా నైతిక బాధ్యత వహిస్తూ తమ తమ పదవులకు రాజీనామా చేసిన విషయాన్ని ప్రతిపక్ష పార్టీ నాయకులు గుర్తెరగాలని అన్నారు. అయోధ్యలోని రామ మందిరానికి భక్తులు సమర్పించిన కానుకలు లాకర్లలో భద్రంగానే ఉన్నాయని రామతీర్థ క్షేత్ర ట్రస్టు ప్రకటించినప్పటికీని విచారణను ప్రభావితం చేయకూడదని ఉన్నతమైన విలువలతో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పరచిన ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాల్సింది పోయి దిగజారుడు రాజకీయాలకు ప్రతిపక్షాలు పాల్పడుతున్నాయని అన్నారు. రాముడి అక్షింతలను రేషన్ బియ్యం తో పోల్చిన జైశ్రీరామ్ అంటే పై నుండి డబ్బులు వస్తాయా అని ప్రశ్నించి హిందూ దేవి దేవతలను హింసవాదులతో పోల్చి కోట్లాది హిందువుల మనోభావాలు దెబ్బతీసిన కాంగ్రెస్ పార్టీకి అయోధ్య రామ మందిరం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.రానున్న ఆరు నెలల్లో ఉత్తర ప్రదేశ్ లో ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఇండి కూటమి పార్టీలు ప్రణాళిక బద్దంగా జరిగిన చోరీ అన్నారు. నిందితుడు టిన్ను యాదవ్ సమాజ్ వాది పార్టీ చీఫ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ల మధ్య గత ఏడాది కాలంగా జరిగిన కాల్ డేటాను చూస్తే అర్థమవుతుందని కాంగ్రెస్ నాయకులు గుర్తెరగాలని హితవు పలికారు.ఈసమా వేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి కార్యదర్శి కదారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..



## మా గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిని కలిసిన బీజేపీ, బీఆర్ఎస్,సిపిఐ పార్టీల సర్పంచులు

**సంస్థాన్ నారాయణపురం, జూలై 07(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా,మునుగోడు నియోజకవర్గం, నారాయణపురం, చౌటుప్పల్ మండలాల బిజెపి , బిఆర్ఎస్,సిపిఐ పార్టీల వివిధ గ్రామాల సర్పంచులు గ్రామాల అభివృద్ధి కొరకై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యులు నివాసం వద్ద సర్పంచులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికై పార్టీలకు అతీతంగా నిధులు కేటాయిస్తానని హామీ ఇవ్వడం జరిగినది వివిధ గ్రామాల సమస్యలపై మాట్లాడుతూ సూచనలు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో నారాయణపురం మండలం సర్పంచులు అల్లందేవిచెర్వు సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ , కంకణాలగూడెం సర్పంచ్ పాలెం వీరేశం గౌడ్ , కొత్తగూడెం సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య , చిమిర్యాల సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ ,కోతులాపురం సర్పంచ్ కురుమిద్ద వినోద శ్రీనివాస్ చౌటుప్పల్ మండల సర్పంచులు :అంకిరెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్, దండు మల్కాపురం సర్పంచ్ గిరికంటి నిరంజన్ గౌడ్ , తూప్రాన్ పేట సర్పంచ్ బక్కతట్ల రాధిక శ్రీశైలం , పంతంగి సర్పంచ్ శ్రీలత సుందర్ , గుండ్లబాయి సర్పంచ్ నందగిరి వెంకటేష్ , కాట్రేవు సర్పంచ్ బోయ మహేంద్ర మని శరత్ , జై కేసారం సర్పంచ్ సమ్మిరెడ్డి భారతమ్మ జనార్దన్ రెడ్డి , మందలగూడెం సర్పంచ్ తంగెళ్ల వెంకటేష్ ,కుంట్లగూడెం గ్రామ సర్పంచ్ అన్యాలకు నరేష్ , పెద్దకొండూరు గ్రామ సర్పంచ్ గుండెబోయిన శిరీష ఇస్తారీ యాదవ్ ,అల్లాపురం సర్పంచ్ టేకుల మంజుల , కైతాపురం ఎల్మా రామలింగేశ్వర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి తహసిల్దార్ ని కలిసిన మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** ఓల్డ్ మల్కాజిగిరి, బాల సరస్వతి నగర్ లో ఉన్నటువంటి పురాతనమైనా శ్రీ విష్ణు దేవాలయానికి సంబంధించి గత వారం రోజుల క్రితం మున్నూరు కాపు సంఘం సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే మల్కాజిగిరి తహసీల్దార్ తో ఫోన్లో మాట్లాడి తగు చర్యలు తీసుకోమని ఆదేశించారు.మంగళవారం మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ మున్నూరు కాపు సంఘం నాయకులు రామకృష్ణ మరియు సంఘం సభ్యులు మండల తహసిల్దార్ని కలిసి శ్రీ విష్ణు దేవాలయాన్ని సంబంధించి భూమి రెవెన్యూ రికార్డుల దస్త్రాలను మండల కార్యాలయంలో తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, మున్నూరు కాపు సంఘం నాయకులు రామకృష్ణ, రాములు, శ్రీకాంత్, బి రామకృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంఘం అధ్యక్షులుగా సిలువేరు(లారీ) బిక్షం ఎన్నిక






**సంస్థాన్ నారాయణపురం, జూలై 07(క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కుమ్మరి సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. నూతన కమిటీ అధ్యక్షులుగా చిలువేరు బిక్షం (లారీ) ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి గాలయ్య చిలువేరు బిక్షం, ప్రధాన కార్యదర్శిగా సిలివేరు సైదులు కోశాధికారిగా తెలంగాణ బిక్షం ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ నూతన కమిటీగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కుమ్మరి సంఘం సంఘం కోసం కృషి చేస్తామని సంఘ సభ్యులందరికీ వృత్తి పరంగా ప్రభుత్వం నుండి వచ్చేటటువంటి అవకాశాలను కుమ్మరి కుల సంఘం అందరికీ అందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అంజయ్య చిలువేరి నరసింహ చిలువేరు వెంకటేశం చిలువేరు బిక్షమయ్య చిలువేరు జంగయ్య మురళి శంకర్ ముత్యాలు వెంకులు బిక్షం పోశయ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# SIR ప్రక్రియపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి

### మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

### కల్వకుర్తి ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (కడ్తాల్):** ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరగాలని, దీనిపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కల్వకుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ గంపా వెంకటేష్ గుప్తా, స్థానిక నాయకులు మరియు బీఎల్ఏ లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ఎస్ఐఆర్ ప్రక్రియ ఓటర్ల జాబితా ప్రక్షాళనకు చాలా ముఖ్యమైనదని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం, మరణించిన వారి పేర్లను తొలగించడం, చిరునామాలు మారిన వారి వివరాలను సరిచూడడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి తప్పులకు తావు లేకుండా బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలని సూచించారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా తమ ఇంటికి వచ్చే సిబ్బందికి ప్రజలు సరైన సమాచారం అందించి, తమ ఓటరు వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి ప్రాణం అని, కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కల్వకుర్తి నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇన్‌చార్జి రజనిసాయి చంద్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియపై వస్తున్న సందేహాలను నివృత్తి చేసేందుకు క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, పాండు నాయక్, స్థానిక నాయకులు సుదర్శన్ రెడ్డి,గంపా శ్రీనివాస్ గుప్తా, సిద్దిగారి వెంకటేష్, రాములు నాయక్,ఎర్రోళ్ల జంగయ్య,మాధారం మహేష్,గుడెపు మహేష్,సురేష్, బీఎల్‌వోలు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి

## ఎస్ఎఫ్ఐ యాదాద్రి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు



**చౌటుప్పల్,జులై 7, క్రైమ్ మిర్రర్:** వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జూలై 10న నిర్వహించనున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వేముల నాగరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ మండలం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో విద్యారంగం అనేక సమస్యలతో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన సమయంలో వాటి సంఖ్యను తగ్గించే ఆలోచనలు సరైనవి కావని పేర్కొన్నారు. విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెంటనే నియమించి విద్యారంగ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి, ఆ పథకాన్ని మహిళా సంఘాల ద్వారా సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు.ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న విద్యా వ్యాపారాన్ని నియంత్రించేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ఎంఈఓ, డిఇఓ, పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి, జి.ఓ. నెం. 7, 8, 9లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించడం, అద్దె భవనాల్లో కొనసాగుతున్న పాఠశాలలు, హాస్టళ్లు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించడం, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌లు, ఆధునిక మౌలిక వసతులు కల్పించడం అత్యవసరమని అన్నారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం, బడి బస్సులు ఏర్పాటు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సూచించారు.ప్రతి విద్యాసంస్థలో తాగునీరు, విద్యుత్, ఇంటర్నెట్, మరుగుదొడ్లు, వంట షెడ్లు వంటి మౌలిక వసతులు కల్పించడంతో పాటు ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక, ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు.అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యారంగానికి ఇచ్చిన హామీలైన విద్యా భరోసా కార్డులు, ఉచిత ల్యాప్‌టాప్‌ల పంపిణీని అమలు చేయాలని కోరారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో పుస్తకాలు, యూనిఫామ్‌లు, నోట్‌బుక్‌ల విక్రయ కేంద్రాల పేరుతో జరుగుతున్న దోపిడీని అరికట్టాలని, జాతీయ విద్యా విధానం--2020 ను తెలంగాణలో అమలు చేయకుండా రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న జూలై 10 రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దోనూరి శ్రావణ్,తిరిగి వరుణ్, మండల నాయకులు పోలేపల్లి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి .. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

## విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించాలి




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలోని ప్రతి ఇంటర్మీడియట్ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పకడ్బందీ కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలుచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్, ఇంటర్మీడియట్ విద్యాశాఖ పనితీరు, విద్యా ఫలితాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులు, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా గత విద్యా సంవత్సరపు ఫలితాల విశ్లేషణ, వచ్చే విద్యా సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కొనసాగుతున్న సివిల్ పనుల పురోగతి, ప్రైవేట్ జూనియర్ కళాశాలల అనుమతులపై సమీక్షించగా, మెరుగుదల పరీక్షల అనంతరం ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 72 శాతం, ద్వితీయ సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లా రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ కు సంబంధిత అధికారులు వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఉత్తీర్ణత సాధించని విద్యార్థులపై సమగ్ర విశ్లేషణ చేపట్టి, కారణాలను గుర్తించాలని, ముఖ్యంగా ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉంటున్నారో గుర్తించి ఆ సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలో అధ్యాపకుల కొరత లేదని, అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించి వచ్చే ఏడాది మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని అన్నారు. అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ను తప్పనిసరిగా అమలు చేయాలని, తరచూ గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని ఆదేశించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరు కాకపోతే మంచి ఫలితాలు ఆశించలేమని అన్నారు. నవంబర్ నాటికి వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, ప్రతి విద్యార్థి ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నాడో విశ్లేషించి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సిలబస్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని బోధన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వెనకబడిన విద్యార్థులపై జూనియర్ లెక్చరర్లు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధతో ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధి పనులకు రూ. 2.96 కోట్లు మంజూరయ్యాయని, అందులో రూ. 2.26 కోట్లు కళాశాలల ఖాతాలకు విడుదల కాగా ఇప్పటివరకు రూ.1.59 కోట్లు వినియోగించినట్లు తెలిపారు. పనులకు సంబంధించిన మెజర్‌మెంట్ బుక్ రికార్డులు, వినియోగ ధృవీకరణ పత్రాలు సకాలంలో సమర్పిస్తే మిగిలిన నిధులు విడుదలవుతాయని చెప్పారు. నిర్మాణ పనులను సామర్థ్యం కలిగిన కాంట్రాక్టర్లకే అప్పగించాలని, అనవసర జాప్యాలకు అవకాశం ఇవ్వవద్దని ఆదేశించారు. జిల్లాలో చేపట్టిన కళాశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని,పనులు ఆలస్యం చేస్తున్న కాంట్రాక్టర్లకు నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. అనుబంధ గుర్తింపు, అవసరమైన అనుమతులు లేకుండా ఏ ప్రైవేట్ జూనియర్ కళాశాల కూడా నిర్వహించ రాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆటలాడేందుకు అవకాశం ఇవ్వబోమన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలతో సమావేశం నిర్వహించి, లోపాలను సరిదిద్దుకునేందుకు ఒక నెల గడువు ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి కళాశాలలో శాశ్వత ప్రయోగశాలలు, అవసరమైన మౌళిక సదుపాయాలు తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవిబాబు, ఇంజినీరింగ్ అధికారులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

### ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్



**చౌటుప్పల్,జులై 7,క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవము, వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ గావించి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయలింగ స్వామి మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... 32 సంవత్సరాల క్రితం పుట్టిన ఎమ్మార్పీఎస్ ఎంతో మంది మాదిగల జీవితాలను మార్చిన ఒక వెలుగు రేఖ అని కొనియాడారు. మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగలకు రావాల్సిన వాటా కోసం 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని నిర్వహించి విజయం సాధించినటువంటి ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ వికలాంగుల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేసిందన్నారు. అనేక సామాజిక ఉద్యమాలకు దిక్సూచిగా, ఉద్యమాల పెద్దగా ఎమ్మార్పీఎస్, మందకృష్ణ మాదిగలు నిలబడ్డారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచందర్, మాజీ సర్పంచ్ ఊదిరి నరసింహ, మాదిగల జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకులు ఊదరి వెంకటేష్, మాజీ మండల అధ్యక్షుడు సుక్క అర్జున్, న్యాయవాది కట్టెల లింగస్వామి, ఎమ్మార్పీఎస్ మున్సిపల్ అధ్యక్షులు ఎర్ర శంకర్,ఊదరి శ్యామ్,ఆరుట్ల లింగస్వామి, దోనకొండ కృష్ణ, ఉదరి నరసింహ, చీమకండ్ల శ్రీనివాస్, ఎర్ర గౌతం, దొనకొండ కిరణ్, బదిరీ బాలరాజ్, బోయ జోసెఫ్,బోయ అరవింద్, బోయ సృజన్, భరద్వాజ్, సుక్క ప్రవీణ్, ఎర్ర చింటూ, ఉపేందర్ లు పాల్గొన్నారు.

# సామినేని రామారావు హత్య కేసుపై ముఖ్యమంత్రి హామీకి భిన్నంగా డిజిపి ప్రకటన

### ఖమ్మం సభలో ముఖ్య మంత్రి స్పష్టత ఇవ్వాలి.

### సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం సిపిఎం రాష్ట్ర నాయకుడు రైతు సంఘం నేత సామినేని రామారావు హత్యకు గురై ఎనిమిది మాసాలు గడిచినా ఇంత వరకు హంతకులను పోలీసులు పట్టుకోవడంలో విఫలమైనారు. దీనిపై గత డిజిపిని, ముఖ్యమంత్రిని సిపిఎం రాష్ట్ర నాయకత్వం, రామారావు కుటుంబ సభ్యులు కలిశారు. ముఖ్యమంత్రి స్వయంగా ఈ హత్య కేసులోని నేరస్తులను పట్టుకోవటానికి ప్రత్యేకంగా "సీట" ఏర్పాటు చేస్తానని స్పష్టంగా హామీ ఇచ్చారు. అప్పటికప్పుడే ఆదేశాలు ఇచ్చారు. ఇచ్చి నెల పదిహేను రోజులైనా అది కార్యరూపం దాల్చలేదు. మంగళవారం నాడు ఖమ్మం పర్యటనకు వచ్చిన తెలంగాణ డిజిపి సివి.ఆనంద్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ ప్రకటన రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా ఇచ్చిన హామీకి, ప్రకటనకు విరుద్దమైనది. ముఖ్యమంత్రి ఆదేశాలు కాకుండా డిజిపి మరెవరో ఆదేశాలు పాటిస్తున్నట్లుగా ఉంది. ఈ విషయంపై ఈనెల 9వ తేదీన ఖమ్మం వచ్చే ముఖ్యమంత్రి స్వయంగా, స్పష్టంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాం. 8 నెలలుగా హంతకులను పట్టుకోలేని ఖమ్మం జిల్లా పోలీసులతోనే టీమ్ ఏర్పాటు చేయటం అంటే. ఈ హత్యకేసును మరింత జాప్యం చేయటం, పరోక్షంగా హంతకులను కాపాడటానికేనని తేటతెల్లం అవుతుంది. డిజిపి వెంటనే సీట్ ఏర్పాటు చేసి హత్య చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టాలి. వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ హత్యలో స్థానిక కాంగ్రెస్ వాళ్ళ ప్రమేయం లేకపోతే నేరస్తులు వెంటనే దొరికిపోయేవారనే విషయం అందరూ చర్చించుకుంటున్నారు. డిజిపి జిల్లా పోలీసులతో టీమ్ ఆలోచన విరమించుకోవాలి. ముఖ్యమంత్రి హామీని అమలు చేయాటానికి సీట్ ఏర్పాటు చేయాలి. లేకుంటే ప్రజాస్వామ్య యుతంగా మా పోరాటం కొనసాగుతుందని నున్నా నాగేశ్వరరావు తెలియజేశారు



# విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన సర్పంచ్ కాటశీ వెంకటేశం వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల కోసం మెనూ రేట్ల లను పెంచడమే కాకుండా స్వయంగా ఉపాధ్యాయులు అక్కడే భోజనం చేసే విధంగా ఆదేశించడంతో విద్యార్థులకు సరియైన ఆరోగ్యవంతమైన ఆహారం అందుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. ప్రజా ప్రతినిధులు మరియు స్కూల్ హెచ్ఎం శ్రీధర్ , ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, వార్డు సభ్యులు హరీష్ రెడ్డి ,ప్రశాంత్ ,నరేష్ మధ్యాహ్న భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.




# జగద్గిరిగుట్టలో ఎమ్మార్పీఎస్ 30వ వ్యవస్థాపక దినోత్సవం

### వల్లూరి బాబు, ఎర్ర యాకన్న

**కుత్బుల్లాపూర్, జూలై 07 (క్రైమ్ మిర్రర్):** రిజర్వేషన్ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు వ్యక్తపరిచారు. వివరాల్లోకి వెళితే మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జగద్గిరిగుట్ట బస్టాండ్ ప్రాంతంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో 30వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సంఘం నిర్మాణం చేసి 30 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్కరికి రిజర్వేషన్ ఫలాలు అందాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిరసనలు ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి మాదిగ రిజర్వేషన్ అందించాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగయ్య, వల్లూరి బాబు, డప్పు రామస్వామి, ఎర్ర యాకన్న, చిప్పలపల్లి బాబురావు, జోగు వెంకట్, గోల్కొండ రాములు, ఎర్ర వీరన్న, ప్రవీణు, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# కుంట్ల గూడెం చేనేత సహకార సంఘమును అభివృద్ధి చేయడమే ధ్యేయం.

### కుంట్ల గూడెం చేనేత సహకార సంఘం చైర్మన్ అభ్యర్థి వనం సుదర్శన్



**చౌటుప్పల్. జులై 7, క్రైమ్ మిర్రర్ :** కుంట్లగూడెం చేనేత సహకార సంఘంను అభివృద్ధి చేయడమే తన ధ్యేయమని కుంట్లగూడెం చేనేత సహకార సంఘం చైర్మన్ అభ్యర్థి వనం సుదర్శన్ అన్నారు. చౌటుప్పల్ మండలం కుంట్ల గూడెం చేనేత సహకార సంఘం చైర్మన్ అభ్యర్థిగా వనం సుదర్శన్, డైరెక్టర్లుగా గుండు గోవర్ధన్,గుండు భరత్ కుమార్, గుండు రాములు,తిరందాసు వేణు కుమార్,బాల విటల్, వనం సుదర్శన్, సీతా మధుసూదన్,గుండు లక్ష్మి వనం వేణమ్మ బరిలో నిలిచారు. సుదర్శన్ ప్యానెల్ గెలుపును కాంక్షిస్తూ అభ్యర్థులు చేనేత కార్మికులు మంగళవారం ప్రచారం నిర్వహించారు. సుదర్శన్ ప్యానెల్ గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని కార్మికులను వేడుకున్నారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ.. జన్మభూమిపై మమకారంతోనే తాను కుంట్ల గూడెం చేనేత సంఘ సహకార సంఘం అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నానని పేర్కొన్నారు . ప్రతి చేనేత కార్మికుడికి చేతినిండా పని కల్పించడమే తన ధ్యేయమని అన్నారు. ప్రతి కార్మికుడికి జియోటాగ్ అమలు జరిగేలా కృషి చేస్తానని అన్నారు. చేనేత ముడి సరుకులు ప్రతి కార్మికుడికి సబ్సిడీపై అందించేలా కృషి చేస్తానని చెప్పారు. అవినీతి అక్రమాలకు పాల్పడకుండా చేనేత రంగాన్ని, నిజాయితీ పాలన అందించి, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

# పద్మశాలిపురంలో అంగరంగ వైభవంగా పోచమ్మ దేవాలయ గజస్తంభ యాత్ర



**గండిపేట(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో కొలువై ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన గజస్తంభ యాత్ర కన్నులపండువగా సాగింది. పద్మశాలిపురంలోని వివేకానంద విగ్రహం వద్ద నుండి ఈ శోభాయాత్ర అత్యంత అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు, యువకులు తమ నృత్య ప్రదర్శనలతో యాత్రలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డప్పు వాయిద్యాలు, భక్తుల కోలాటాలు, మంగళ హారతుల నడుమ వివేకానంద విగ్రహం నుండి ప్రారంభమైన ఈ ఊరేగింపు స్థానిక పురవీధుల గుండా సాగుతూ పోచమ్మ దేవాలయం వరకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠా కార్యక్రమాలను పురస్కరించుకుని ఈ గజస్తంభ యాత్రను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ యాత్రను విజయవంతం చేశారని, చిన్నారుల నృత్యాలు యాత్రకు మరింత ఆధ్యాత్మిక శోభను చేకూర్చాయని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మన సంస్కృతిలో నృత్య కళకు ప్రత్యేక స్థానం

## తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి





గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్: మన సంస్కృతిలో నృత్య కళకు ప్రత్యేక స్థానం ఉందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి గుర్తు చేశారు. విద్యార్థి దశలో చదువుతో పాటు నృత్య కళలో శిక్షణ పొందడం భవిష్యత్తులో గొప్పవరంగా మారే అవకాశాలు ఉంటాయని ఆమె అన్నారు. శివరాంపల్లి ప్రశాంత్ కాలనీలో ఏర్పాటు చేసిన అరుంధతి నాట్యాలయంను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి అబ్దేశి సదాలక్ష్మి మాట్లాడుతూ ఆడపిల్లలు కూచిపూడి నాట్యంలో తర్ఫీదు పొందడానికి ఉత్సాహం చూపడం సంతోషకరంగా ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కూచిపూడి నాట్యం గిన్నిస్ బుక్ ఆఫ్ వర్డ్ రికార్డ్ సృష్టించిందని గుర్తు చేశారు. నృత్య ప్రదర్శన ఓ కళాపోషణ అని అన్నారు. ఎంతో నృత్యకారులు తమదైన ప్రదర్శనలతో కన్నవారికి, ఉన్న ఊరికే కాదు రాష్ట్రానికి, దేశానికి కీర్తి సాధించారని చెప్పారు. ఈ కార్యక్రమయంలో అరుంధతి నాట్యాలయం స్థాపకురాలు మాస్టర్ సిద్ధం అరుంధతి ఆమె తల్లిదండ్రులు సిద్ధం లత, శ్రీనివాస్ తోపాటు ప్రశాంత్ కాలనీ పొదుపు సంఘం మాజీ అధ్యక్షులు ఆర్క.మలేష్ కుమార్, కార్యదర్శి ఎన్వే.ఖర్, సంఘం సభ్యులు రవీందర్ రెడ్డి, డి.ఆంజనేయులు, కే.గణేష్, శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టు పద్మారం వెంకటేష్, వెంకటేశ్వర్లు, ఎం.నరసింహ పాల్గొన్నారు.

# దోపిడి కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్ చేసిన మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు

### సెల్‌ఫోన్, నగదు, యాక్టివా స్కూటర్ స్వాధీనం



గండిపేట(క్రైం మిర్రర్): దారి దోపిడి కేసులో ముగ్గురు నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి వివో సెల్‌ఫోన్, నగదు, యాక్టివా స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్ గణేష్‌నగర్(గాయత్రి మెడికల్ స్టోర్ ఎదురుగా, ఎంఎస్ హోటల్ సమీపంలో) నివసించే పూజా సతీ(36) పాన్‌షాప్ నిర్వహిస్తుంది. గత రెండేళ్లుగా ఆప్కో కాలనీలో పాన్‌షాప్ నడుపుతుంది. ప్రతి రోజూ సాయంత్రం 4 గంటలకు షాప్ తెరిచి రాత్రి 10.00 గంటలకు మూసివేస్తుంటారు. ఈ క్రమంలో గత నెల 26వ తేదీన సుమారు 7.40 గంటల సమయంలో ఆమె తన పాన్‌షాప్ మూసివేసి, కాలినడకన ఇంటికి బయలుదేరారు. కాటేదాన్‌లోని కనక్ బేకరీ సమీపానికి చేరుకోగానే ఒక యాక్టివా మోటర్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు అపరిచిత వ్యక్తులు ఆమె ముఖం, తలపై చేతులతో దాడి చేసి ఆమె వద్ద ఉన్న మొబైల్ ఫోన్, రూ.4,500 నగదును బలవంతంగా లాక్కొని ఘటనా స్థలం నుంచి పరారయ్యారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మైలార్‌దే పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుత చేపట్టారు. కేసు నమోదు చేసిన అనంతరం దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నిరంతర ప్రయత్నాలలో భాగంగా ఘటనా స్థలంలోని సీసీటీవీ పుటేజీలను నిశితంగా పరిశీలించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితులను గుర్తించారు. కిషన్‌బాగ్‌కు చెందిన మహ్మద్‌గౌడ్(19), బుద్వేల్ రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన వడ్ల చందు(19), ఆత్మరాజ్ వికాస్(21)లుగా గుర్తించారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి 1,200 నగదు, ఒక యాక్టివా స్కూటర్, మొబైల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ఎస్ఆర్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి

### స్థానిక నేతల సహకారం తీసుకోవాలి

### నార్సింగ్ బీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): నార్సింగి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న ఎస్ఆర్ ప్రక్రియను అధికారులు స్థానిక నేతల సహకారంతో పారదర్శకంగా నిర్వహించాలని బీఆర్ఎస్ నార్సింగి సర్కిల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. అన్ని పార్టీల స్థానిక అధ్యక్షులు, నాయకులతో మాట్లాడి సమాచారం సేకరిస్తూ ఎస్ఆర్ ప్రక్రియ చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. ఎస్ఆర్‌కు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. అధికారులు ప్రజల ఇంటి వద్దకు నేరుగా వెళ్లి ఎస్ఆర్ సంబంధిత పూర్తి వివరాలు సేకరించిన తర్వాతనే ఎస్ఐఆర్‌ను అప్‌లోడ్ చేయాలని విష్ణువర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈరోజు మంచిరేవుల గ్రామంలో ఇంటింటికి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఒకవేళ ఎస్ఐఆర్‌కు సంబంధించిన వ్యక్తుల వివరాలు లభించకపోయినా, వారి ఇల్లు గుర్తించలేని పరిస్థితుల్లో స్థానిక నాయకులు, ప్రజలు లేదా స్థానిక రాజకీయ ప్రతినిధుల సహాయంతో పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలు నిర్ధారించుకున్న తర్వాతనే ఎస్ఐఆర్‌ను అప్‌లోడ్ చేయాలని ఆయన అధికారులను కోరారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట(క్రైం మిర్రర్): సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నా రు. కిస్మత్‌పూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంగళవారం ఆయన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎంసహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లబ్ధిదారులు దరఖాస్తులు పెట్టుకున్న వెంటనే నిధులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ కార్పొరేటర్ సాగర్‌గౌడ్, అస్లాంబిన్ అబ్దుల్లా, టి.మలాకీ రత్నం, మల్లేష్‌యాదవ్, హష్మతుల్లాఖాన్, రిజ్వాన్‌ఖాన్ తదితరులున్నారు.

# దివ్య చేనేత సహకార సంఘం కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

గండిపేట(క్రైం మిర్రర్): చేనేత సహకార సంఘాల ఎన్నికల సందర్భంగా మల్దకల్ మండలంలోని బూడిదిపాడు దివ్య చేనేత సహకార సంఘం (హెచ్‌డబ్ల్యూసీఎస్) నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి అనీన్ సునీసా బేగం సంఘం కమిటీ ఎన్నికలను నిర్వహించి ఫలితాలను ప్రకటించారు. సంఘ అధ్యక్షుడిగా కొంకటి ఆంజనేయులు, ఉపాధ్యక్షురాలిగా దామ సుజాత, ప్రధాన కార్యదర్శిగా పులిపాటి సుజాత, కోశాధికారిగా నీలి లక్ష్మీనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. అలాగే సంఘ డైరెక్టర్లుగా క్యామ తిమ్మప్ప, నీలి దశరథ, పులిపాటి రంగన్న, భీంపల్లి రాజు ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి నూతన కమిటీ సభ్యులకు సంఘ నిర్వహణ, పారదర్శకత, సభ్యుల సంక్షేమానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. నూతన అధ్యక్షుడు కొంకటి ఆంజనేయులు మాట్లాడుతూ సంఘ సభ్యుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి సభ్యునికి న్యాయబద్ధంగా, పారదర్శకంగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంఘ అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమం కోసం సమష్టిగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.




# సొంత డబ్బుతో రోడ్ల గుంతల సమస్యలను పరిష్కరింపచేసిన మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి





గండిపేట(క్రైం మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ వార్డు నెంబర్ 123 హైదర్షాకోట్‌లోని ప్రధాన రోడ్లకు గుంతలు పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించిన మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి తన సొంత నిధులతో మంగళవారం గుంతలను మూసివేయించారు. హైదర్షాకోట్ కస్తూర్బా గాంధీ ట్రస్ట్ నుంచి బండ్లగూడ చౌరస్తా వరకు వెళ్లే రోడ్డులో కొన్ని నెలలుగా రోడ్డు గుంతలు పడి రాకపోకల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ప్రజల బాధలను చూసి చివరకు మున్సిపాలిటీ 5వ వార్డు మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి తన సొంత డబ్బులతో మంగళవారం రోడ్ల గుంతలను మూసి వేయించారు.



# ఇంటెలిజెన్స్ రివిజన్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఎమ్మార్వో విజయ్

చిట్యాల క్రైమ్ మిర్రర్:: చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో సర్ స్పెషల్ ఇంటెలిజెన్స్ రివిజన్ ప్రోగ్రాం లో పాల్గొన్న ఎమ్మార్వో విజయ్ కుమార్ సర్పంచ్ కాటశీ వెంకటేశం పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య ఉప సర్పంచ్ ఓర్సు సైదులు వీఆర్ఏ రాణి బిఎల్ఓ గీత ఏర్పుల సుజాత పొట్లపల్లి సత్యవతి ఓటర్లు పాల్గొన్నారు.

# సామాజిక సేవకు రాష్ట్ర డీజీపీ చేతుల మీదుగా గంజికుంట్ల వెంకన్నకు సత్కారం

### సీసీ కెమెరాలు, ఉచిత ఇంటర్నెట్ సేవలకు గుర్తింపు..

### ఖమ్మం కమిషనరేట్‌లో మెమెంటో ప్రదానం



ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ప్రజావేదిక ఎడిటర్ గంజిగుంట్ల వెంకన్నను మంగళవారం ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌లో రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ మెమెంటోతో సత్కరించారు. గ్రామాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ సన్మానం నిర్వహించారు. చెన్నారం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు భారీ విరాళం అందించడంతో పాటు, చెన్నారం గ్రామపంచాయతీలో ఉచితంగా ఇంటర్నెట్ సౌకర్యం కల్పించిన సేవలను గుర్తిస్తూ ఈ సత్కారం చేసినట్లు గంజిగుంట్ల వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. పోలీసు శాఖ పిలుపునకు స్పందించి సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో ముందుండి సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తరించి సమాజంలో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గ కార్యాలయం ఎస్ఐఆర్ హెల్ప్ లైన్ ప్రారంభం

### రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి



గండిపేట(క్రైం మిర్రర్): భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్(ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలకు అవరమైన సహాయం, మార్గదర్శకత్వం, సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేకంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ కాటేదాన్ కార్యాలయంలో ఎస్ఐఆర్ హెల్ప్‌లైన్ ప్రారంభించినట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ప్రతి పౌరుడి ప్రజాస్వామ్య హక్కులతో ముడిపడి ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలు సరిచూసుకొని అవసరమైతే సవరణలు చేసుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఎప్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు ఎదురయ్యే సందేహాలు, దరఖాస్తుల ప్రక్రియ, అవసరమైన పత్రాలు, ఇతర అంశాలపై సరైన సమాచారం అందించడానికి ఈ హెల్ప్‌లైన్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ హెల్ప్‌లైన్ ద్వారా సేవలను పొందాలన్నారు. కొత్త ఓటరు నమోదు(ఫామ్--6), ఓటరు వివరాల సవరణ(ఫామ్--8), ఓటరు పేరు తొలగింపు(ఫామ్--7), ఓటరు జాబితాలో పేరు చేర్పు, మార్పు, ఇతర ఎస్ఐఆర్ సంబంధిత సేవలు, అవసరమైన పత్రాలు, దరఖాస్తు విధానం, ఇతర సందేహాలకు సహాయం కోసం హెల్‌లైన్ నెంబర్ 9988079999లో సంప్రదించాలని కోరారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని ప్రతి ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన సహాయం కోసం ఎలాంటి సందేహం ఉన్నా కార్యాలయంలోని హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు.

# రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను విమర్శించే స్థాయి ఎవరికి లేదు

## రాజకీయ లబ్ధికోసం తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదు

### కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, కాటేదాన్ డివిజన్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్త

**గండిపేట(క్రైం మిర్రర్):** బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, కాటేదాన్ డివిజన్ నాయకుడు సోమ శ్రీనివాస్ గుప్త తీవ్రంగా విమర్శించారు.దాదాపు 25 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేతో కలిసి రాజకీయాల్లో కొనసాగిన వ్యక్తి ఇప్పుడు బాబుల్‌రెడ్డి నగర్‌కు ఏమీ జరగలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. అలా అయితే ఇన్ని సంవత్సరాలు ప్రజల కోసం ఏమి చేశారని వెంకటేష్‌ను ప్రశ్నించారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తే పార్టీ అధిష్ఠానం కార్పొరేటర్ టికెట్ ఇస్తుందని భావించడం కేవలం భ్రమ మాత్రమేనని పేర్కొన్నారు. ఒక ఎమ్మెల్యే మొత్తం నియోజకవర్గ అభివృద్ధిని పర్యవేక్షించాల్సి ఉంటుందని, గత పదేళ్లపాటు వేరే పార్టీకి చెందిన కార్పొరేటర్ ఉన్నప్పటికీ అభివృద్ధి పనులకు సహకరించ లేకపోయిన వారు ఇప్పుడు ఎమ్మెల్యేపై విమర్శలు చేయడం సరికాదన్నారు. కార్పొరేట ర్‌ను ప్రశ్నించే ధైర్యం లేక ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం రాజకీయ



అవకాశవాదమేనని విమర్శించారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పైప్‌లైన్ పనుల సందర్భంగా మంచినీటి పైపులు ఎదురవడంతో కాంట్రాక్టర్ పనులను తాత్కాలికంగా నిలిపి వాటర్ బోర్డు అధికారులకు సమాచారం ఇచ్చారని, సమస్య పరిష్కారమైన వెంటనే పనులు కొనసాగుతాయని తెలిపారు. ఈ పనులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతోనే నిధులు మంజూర య్యాయని చెప్పారు. బాబుల్‌రెడ్డి నగర్‌లో జరిగిన అభివృద్ధి పనుల వద్ద గతంలో ఫోటోలు దిగి ప్రచారం చేసుకున్నవారే ఇప్పుడు అభివృద్ధి జరగలేదని చెప్పడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమని అన్నారు. నూరు మహ్మద్ కుంట సమీపంలోని హిందూ స్మశానవాటిక అభివృద్ధి, త్వరలో ప్రారంభం కానున్న నర్సబాయి కుంట సుందరీకరణ, పార్కు అభివృద్ధి, దెబ్బతిన్న మ్యాన్‌వాల్స్ మరమ్మతులు వంటి పనులు ఎమ్మెల్యే చొరవతో కొనసాగుతున్నాయని తెలిపారు. శాలువాలు కప్పించడం, పూలదండలు వేయడం వల్ల పార్టీ టికెట్లు రావని, ప్రజల విశ్వాసం సంపాదించిన వారికే ప్రజా మద్దతు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు ఎవరు అభివృద్ధి చేశారో, ఎవరు రాజకీయ ప్రచారం కోసం విమర్శలు చేస్తున్నారో అన్నింటినీ గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శ్రీనివాస్ గుప్త అన్నారు.



## ఘనంగా రాజేంద్రనగర్‌లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గండిపేట(క్రైం మిర్రర్):** మాదిగ రాష్ట్ర పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం రాజేంద్రనగర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ పోలిట్‌బ్యూరో సభ్యులు వనం నర్సింహ్మామాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అలాగే మాదిగ గుండెచప్పుడు అయిన డప్పును వాయించి మాదిగ బలాన్ని రాజేంద్రనగర్ పట్టణంలో ధ్వనింపచేశారు. ప్రేమావతిపేట, వెంకటేశ్వర కాలనీ, బుద్వేల్, ఉప్పర్‌పల్లి, హైదర్‌గూడలల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పోతురాజుయాదయ్య మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజేంద్రనగర్ సర్కిల్ ఇన్‌చార్జ్ క్యాసారం శంకర్‌రావుమాదిగ, మద్దూరి రాజు, రాజేంద్రనగర్ కన్వీనర్ గడ్డం సామెల్‌మాదిగ, పలుగుచెరువు మహేష్, మంగళారం శ్రీనివాస్, జాన్‌పాల్, ఎడ్లకాడి సూర్యం, భాస్కర్, గోపాల్, వీర్లపల్లి నవీన్, మహేష్, లేవిరాజ్, అప్పారెడ్డిగూడెం మహేందర్, కుమార్, సికెందర్, చంద్రశేఖర్, సుమన్, నాని, అనిల్, జనార్ధన్, కమల్, కార్తీక్, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం..



కేశంపేట, (క్రైమ్ మిర్రర్)ఎమ్మార్పీఎస్ 32 ఆవిర్భావ దినోత్సవాన్ని మండల అధ్యక్షుడు చిర్ర శీను ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిర్భావ వేడుకలను నిర్వహించి జెండాలను ఎగురవేశారు. అదేవిధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమాగాళ్ల రమేష్ మాదిగ నిర్దవెల్లి సర్పంచ్ భాస్కర్, కోడూరు రాములు, బీసా కరుణాకర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ నాయకులు గంజాయి దశరత,గ్యార సురేష్, గొప్పని భీమయ్య,తాగురం రామ్ చెంద్రయ్య, నాగిళ్ళ శంకర్, ఆల్వాల్ నర్సింహా, సునిల్ దిద్దెల శివకుమార్ ముత్యాల్ రమేష్,కార్తీక్,మల్లేష్ రవికుమార్,బోడ నవీన్,పుట్టొనిగూడ కిష్టయ్య,క్రిష్టయ్య మెతుకుపల్లి యాదయ్య,ఎద్దు కేశవులు,లక్షణ్, సిలివేరు మల్లయ్య, డోల రాజు, చిర్ర రమేష్ ,దోమ హరి, తర్ర మల్లేష్, బోడ రాజేష్ చిర్ర ప్రభాకర్ బోడ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఓ వెంకటయ్య పై చర్యలు తీసుకోండి..

### తహసిల్దార్ కు నిర్దవెల్లి గ్రామస్తుల ఫిర్యాదు.



కేశంపేట, (క్రైమ్ మిర్రర్):గ్రామ పరిధి లో రెవెన్యూ విధులు నిర్వహించాల్సిన జిపిఓ వెంకటయ్య గ్రామంలో ఉన్న వివాదాస్పదమైన భూములకు సర్వే నిర్వహించి, సర్వేర్ అవతారమెత్తిన జిపిఓ పై చర్యలు తీసుకోవాలని మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామస్తులు తహసిల్దార్ రాజేందర్ రెడ్డి కి మంగళవారం ఫిర్యాదు చేశాను. గ్రామంలో భూములకు సంబంధించిన పత్రాలతో వివాదాస్పదమైన, కోర్టు కేసులు ఉన్న గ్రామ భూములను సర్వే చేసి అద్దురాలను చూపించి తను చెప్పినట్టుగా కబ్జాలో ఉంటేనే పట్టాదారు పాస్ బుక్కులు వస్తాయని రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, తను చూపించిన భూములలో కబ్జాలో లేకపోతే రైతుల పేర్లను రెవెన్యూ రికార్డులు తొలగించి పట్టా పాస్బుక్కులు లేకుండా చేస్తానని రైతులను భయపెడుతున్న గ్రామానికి చెందిన జిపిఓను విధుల నుంచి తొలగించాలని గ్రామస్తులు దిద్దెల జంగయ్య, బోడ మల్లేష్,దిద్దెల ముత్యాలు కసాబ్ రాజేందర్, కాజా పాషా, సిల్వర్ రవికుమార్ లు తహసిల్దార్ కు ఫిర్యాదు చేశారు.

## అచ్చన్న గౌడు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### ఆర్బిఎల్ సీఈవో బియ్యని శ్రీనివాసరెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన చెదురుపల్లి అచ్చన్న గౌడ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఆర్బిఎల్ సీఈవో బియ్యని శ్రీనివాసరెడ్డి అన్నారు. కథ కొన్ని రోజులుగా అచ్చన్న అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న శ్రీనివాసరెడ్డి మంగళవారం తిరుమలాపూర్ లోని అచ్చన్న గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి ఆధైర్య పడవద్దు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వార్ల నర్సింలు, వార్ల రామచంద్రయ్య, శివకుమార్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.





## టిఆర్ఎస్ ఇతర ప్రజాసంఘాల నుండి సిపిఐ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో 50 మంది సిపిఐ లో చేరిక

**గండిపేట(క్రైం మిర్రర్):** భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ వ్యాపితంగా నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను గుర్తించి రంగారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న ఉద్యమాలను చూసి ఆకర్షించబడిన టిఆర్ఎస్ ఇతర ప్రజా సంఘాల నుండి ఈరోజు 50 మంది సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రగిరి సమక్షంలో ఎర్ర కండువాలు కప్పుకొని సిపిఐలో చేరారని శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి తెలిపారు. శంషాబాద్ మండల ప్రాంతం ప్రకాష్ నగర్ కాలనీకి చెందిన దండి రవికుమార్, గోపాల్ తోపాటు 50 మంది పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్రగిరి మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిరంతరం పేద ప్రజల సమస్యల మీద ఆందోళన పోరాటాలు నిర్వహిస్తుంది. పేద ప్రజలు బ్రతకడానికి నివసించడానికి ఇండ్లు లేని వారికి 60 గజాల ఇండ్ల స్థలాలు ఇవ్వాలని. ఇండ్ల స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల పేరుమీద ప్రభుత్వం గుర్తించి ఐదు లక్షల రూపాయలు వారికి ఇండ్లు నిర్మించుకోవడానికి ఇవ్వాలని. అనేక సమస్యల మీద పోరాడుతున్న పేద ప్రజలకు దిక్కు ఎర్రజెండా అన్నారు. శంషాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను గుర్తించి రాబోయే కాలంలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇండ్ల స్థలాల కోసం భూ పోరాటాలు నిర్వహిస్తామని నర్రగిరి తెలిపారు. పార్టీలో చేరిన వారు. శివ యాదవ్, నరేష్ యాదవ్, బాలస్వామి, వెంకటయ్య, మహేష్, జంగయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తృతీయ వార్షికోత్సవానికి హాజరు కావాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు ఆహ్వానపత్రం అందజేత




**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడ డివిజన్ ఉప్పర్‌పల్లి గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరంలో శ్రీ గణపతి స్వామి, శ్రీ సాయినాథ స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామివార్ల తృతీయ వార్షికోత్సవాన్ని ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉప్పర్‌పల్లిలోని శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే



ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేశారు. గణపతిపూజ, పున్యావాచనం, కలశస్థాపన, స్వామివార్ల పాలాభిషేకం, స్వామివార్ల మూలమంత్రహోమం, పుష్పార్చన నైవేద్యం హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. స్థానిక ప్రాంతాలకు చెందిన భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామా ఇంద్రపాల్‌రెడ్డి, వై.మోహన్‌రెడ్డి, రేసు నర్సింహ్మారెడ్డి, జి.కృష్ణగౌడ్, పుస్తకాల దర్శన్, ఏ.భూపాల్‌రెడ్డి, గోనె సుధాకర్‌రెడ్డి, కిట్టుగౌడ్ గురుస్వామి, ఆకుల కిషన్, వై.ప్రభాకర్‌రెడ్డి, బొక్క మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, సి.హెచ్.శ్రీవర్ధన్‌రెడ్డి తదితరులున్నారు.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక భరోసా..



కేశంపేట ( క్రైమ్ మిర్రర్): మండల పరిధిలోని తొమ్మిది రైతుల గ్రామానికి చెందిన బ్యాగరి సావిత్రి ,కేశవులు దంపతుల కూతురు భార్గవి వివాహానికి గ్రామ సర్పంచ్ బీస కవితా కరుణాకర్ రెడ్డి సారే చీరతో పాటు పదివేల రూపాయలును మంగళవారం అందజేశారు. ఆడపిల్ల పెళ్లిళ్లకు సహాయ సహకారాలు అందించడం ఎంతో సంతృప్తికరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ రంగయ్య,మాజీ ఉపసర్పంచ్ నరసింహారెడ్డి,వార్డు సభ్యులు గుత్తి చంద్రయ్య,పోగుల నర్సింలు,నరేష్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి,గుత్తి శేఖర్, నిరంజన్,శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి,మురళీధర్ గౌడ్,పాండు,పోగుల నర్సింలు,మల్లయ్య, మాధవయ్య,దాసరి రవి,రామచంద్రయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మ శ్రీనివాస్ జిల్లా నాయకులు వెంకట్ రాములు

కుల్కచర్లలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: సమాజంలో అన్నగారి వర్గాలకు జరుగుతున్న అన్యాయాలపై సమస్యలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అని పోరాటం చేస్తున్నారని కుల్కచర్ల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగలి వెంకట్ రాములు సూచించారు. వికారాబాద్ జిల్లా కులక్చర్ల మండల కేంద్రంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని అలాగే మంద కృష్ణ మాదిగ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



కుల్కచర్ల గ్రామ సర్పంచ్ వారువాళ్ళ అంజిలయ్య, ఆ మలిలిలి ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మైపాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నల్లమల మొగులయ్య, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దూళ్లకాడి మొగులయ్య, ఇక చర్ల గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కామన్ పల్లి వెంకటయ్య, పడెగళ్ల భీంభాస్కర్, రాలేదు మాజీ మండల అధ్యక్షులు గజ్జి లక్ష్మయ్య, దగ్గుల సురేష్ కనకం బచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, పిఎన్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు మేకుల యాదగిరి, మాజీ అధ్యక్షులు జెట్టిగల్ల వెంకటయ్య, గుండుమల వెంకటయ్య లింగంపల్లి వెంకట్, మంచనపల్లి నరసింహులు, బొమ్మిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్ నల్లమల్ల కృష్ణయ్య, నల్లమల శ్రీనివాస్ ఆంజనేయ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు



# పద్మశాలిపురంలో శ్రీ పోచమ్మ తల్లి ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు ఘనంగా ప్రారంభం

## భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ధ్వజస్థంభ ఊరేగింపు ..మూడు రోజుల పాటు వైభవంగా పూజలు, హోమాలు

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పద్మశాలిపురంలోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో శిలామయ ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కార్యవర్గ సభ్యులు తెలిపారు. చాంద్రమాన పరాభవ నామ సంవత్సర నిజ జ్యేష్ఠ బహుళ ఏకాదశి నుంచి బహుళ త్రయోదశి (మాస శివరాత్రి) వరకు కొనసాగే ఈ మహోత్సవాల్లో వేదపండితులు శ్రీమాన్ సందుగ శ్రీనివాసాచార్య స్వామి వారి బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక వైదిక క్రతువులు, హోమాలు, యాగాలు, ప్రతిష్ఠా కార్యక్రమాలు నిర్వహించను న్నారు. మహోత్సవాలకు ముందు భాగంగా మంగళవారం ధ్వజస్థంభ ఊరేగింపును భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సేవా భారతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజన బృందాల ఆధ్యాత్మిక గానాలు, భక్తుల జైజైధ్వానాల మధ్య ధ్వజస్థంభాన్ని ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో




కళకళలాడాయి. అదే విధంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు వివేకానంద స్వామి విగ్రహం వద్ద నుంచి శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం వరకు భజనలు, డప్పు వాయిద్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, భక్తుల భారీ పాల్గొనికతో మరో విశిష్ట ఊరేగింపు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు, యువకులు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక మంగళహారతులు సమర్పించనున్నారు. జూలై 10న సుప్రభాతం, అమ్మవారి అభిషేకం, నూతన వస్త్రాలంకరణ, అఖండదీపారాధన, మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, మూలమంత్ర హోమం, ధ్వజస్థంభానికి నవకళశ స్నపనం, నిత్యపూర్ణాహుతి వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సాయంత్రం శ్రీలలితా సహస్రనామ పారాయణం, నిత్యహోమం, జలాధివాసం, క్షీరాధివాసం తదితర క్రతువులు జరుగుతాయి. జూలై 11న మహాచండీ సహిత రుద్రహోమం, ధాన్యాధివాసం, ప్రతిష్ఠాంగ హోమాలు, ఫలాధివాసం, పుష్పాధివాసం, శయ్యాధివాసం వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూలై 12న రోహిణి నక్షత్రం, కర్కాటక లగ్న సుము హూర్తంలో యంత్రస్థాపనతో పాటు శిలామయ ధ్వజస్థంభ పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. అనంతరం మహాకుంభప్రోక్షణ, శాంతి కళ్యాణ మహోత్సవం, మహాదాశీర్వచనం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం అమ్మవారికి బోనాల సమర్పణ జరగనున్నాయి. ఈ మూడు రోజుల మహోత్సవాల్లో పాల్గొనడం అరుదైన ఆధ్యాత్మిక భాగ్యమని, జగన్మాత శ్రీ పోచమ్మ తల్లిని భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తే ఆయురారోగ్యాలు, విద్య, ఐశ్వర్యం, సంతానం, సుఖశాంతులు, కీర్తి లభిస్తాయని ఆలయ వేదపండితులు పేర్కొన్నారు. ఈ మహోత్సవాల్లో గ్రామస్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని, తమకు తోచిన ధనవస్తు విరాళాలు అందించి కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం కార్యవర్గ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# 22 కోట్లతో రంగాపూర్ నుండి మేడిపల్లి వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:** వికారాబాద్ జిల్లా పూడూరు మండలంలోని రంగాపూర్ గ్రామం నుంచి మేడిపల్లి వరకు 22 కోట్లతో డబుల్ రోడ్డు నిర్మాణానికి మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి నాయకులతో కలిసి మంచన్పల్లి గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, రోడ్డు వెడల్పుగా ఉంటే వాహనదారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని రాకపోకలు మరింత సులభతరం కావడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పీడబ్ల్యూడి రోడ్డు రంగాపూర్ నుంచి మేడిపల్లి వరకు 22 కోట్ల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం జరుగుతుందని, రంగాపూర్ మాదారం పేట మాదారం మంచన్పల్లి గట్టుపల్లి ప్రజలకు రాకపోకలు సులభంగా చేసుకోవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ నూతన చైర్మన్ రఘునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ సురేందర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచంపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## ప్రభుత్వ పాఠశాలల పరిశీలనలో కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జూలై 7 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం వేమనపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఆయన, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పాఠశాలలో అదనపు గదుల నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు భోజనశాల నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించాలని సూచించారు. తరగతి గదులు, వసతి గదులు, వంటశాల, పరిసరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు అందించడంతో పాటు వర్షాకాలంలో వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి అక్కడి సౌకర్యాలను పరిశీలించారు.

### ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలన

మండలంలోని గొలపల్లి గ్రామంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. బూత్ స్థాయి అధికారులు ప్రజలకు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఈ నెల 24లోగా సమర్పించాలని సూచించారు. ఫారాలు సమర్పిం చని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డబుల్, షిఫ్టెడ్, మృతుల ఓట్ల తొలగింపు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

### భూభారతి దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి

అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శిం చిన కలెక్టర్, సిబ్బంది హాజరు, భూభారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తుల పెండింగ్‌ను సమీక్షించారు. రికార్డులు, క్షేత్రస్థాయి పరిశీలన ఆధారంగా దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని సూచించారు. వివిధ ధ్రువపత్రాల దరఖాస్తులను నిర్ణీత గడువులోగా జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

### స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ పనులపై ఆరా

చెన్నూర్‌లో నిర్మాణంలో ఉన్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయికృష్ణ, ఎంపీడీవో కుమారస్వామి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఉద్యమం అణగారిన వర్గాలకు బతుకునిచ్చింది

### జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ఆధునిక భారతదేశంలో అణగారిన వర్గాల గొంతుకగా, మందకృష్ణ మాదిగ నిలిచారని, తన పేరుతో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని నిర్మించి ఎక్కడ అన్యాయం జరిగినా, అక్కడ నిలబడి అన్ని వర్గాల సంక్షేమం కోసం పాలకులతో పోరాడి, అనేక సంక్షేమ ఫలాలు సమాజానికి అందించిన మనకాలపు ఉద్యమ వీరుడని, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఉద్యమ అధినేత మందకృష్ణ మాదిగ జన్మదినాన్ని




పురస్కరించుకొని, మర్రిగూడ మండల కేంద్రంలో జిల్లా నాయకులు జిల్లా తిరుమలేశ్ మాదిగ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, రాష్ట్ర నాయకులు కొమిరె స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ.. మూడు దశాబ్దాల సుదీర్ఘ ఉద్యమాన్ని ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిపి, రాజ్యంపై రాజీలేని పోరాటాన్ని నడిపి, విజయం తెలవని జాతులకు ఘన విజయాన్ని అందించిన ఉద్యమం ఎమ్మార్పీఎస్ అని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటం ఫలితంగా, వర్గీకరణ ద్వారా భవిష్యత్ తరాలకు బతుకు లభించిందని, అవగాహన, హక్కుల చైతన్యం లేక బాధపడే, జాతులను ఒక్కటి చేసి లక్షలాది మందిని కదిలించి, పాలకుల మెడలు వంచి వర్గీకరణ ఫలాలు జాతికి అందించగలిగామని తెలిపారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ప్రారంభమైనా, అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేసిందని, పాలకులు విస్మరించిన సమస్యలను, ప్రతిపక్షాలు పట్టించుకోని అంశాలను ఎజెండాగా చేసుకొని, పోరాటం చేసి సమాజానికి ఎన్నో సంక్షేమ ఫలాలు అందించిందని గుర్తు చేశారు. గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్ల కోసం ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్ధులు, వితంతువుల పెన్షన్ల పెంపు, రేషన్ కోటా బియ్యం పెంపు, ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెలంగాణ అమరుల కుటుంబాల సంక్షేమం, మహిళలపై అత్యాచారాలను అరికట్టడానికి, ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు వంటి అంశాలపై, పోరాడి ఫలితాలు సాధించామని, ఈ ఫలాలు నేడు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. జాతిని నడిపించాం, గెలిపించాం, ఇక దేశవ్యాప్తంగా పీడిత వర్గాలను ఏకం చేసి, అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా, ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలు అందిపుచ్చుకునేందుకు విద్యార్థులు విద్య, విజ్ఞానం, పోటీ పరీక్షలకు అనుగుణమైన సామర్థ్యత, సృజనాత్మకతను పెంచుకోవాలని, వాడల్లో చదువు విలువ పెంచి రేపటి తరం బిడ్డల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భగత్, వెంకటేష్, చేతి వృత్తుల రాష్ట్ర ఉప అధ్యక్షుడు సర్వోజు రామలింగ చారి, లపంగి కృష్ణ, ముత్యాలు, మహేష్, మైలారపు గిరీష్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు..

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండలం కేంద్రంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భవ దినోత్సవం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మొగులయ్య మాట్లాడుతూ మాదిగల న్యాయమైన సమాన వాటా ఎస్సీ వర్గీకరణ కోసం 1994 జులై 7న ప్రకాశం జిల్లా ఈదుముడు గ్రామంలో పురుడు పోసుకున్న మాదిగ దండోరా ఉద్యమం అత్యంత శక్తివంతంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభమైన ఉద్యమం వారి హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేసింది. అంతిమంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధించుకోవడం జరిగింది. మాదిగ దండోరా ఉద్యమం మాదిగల కోసం ప్రారంభమైన సబ్బండ వర్గాల కోసం వారికి హక్కుల కోసం సమాజంలో జరుగుతున్న ప్రతి సమస్య మీద పోరాడుతూ ప్రతి పౌరుని హక్కుల కోసం నిలబడిందని, ఆరోగ్యశ్రీ లాంటి మహోన్నతమైన పథకాలు తెలుగు రాష్ట్రంలో రావడానికి అశేషమైన కృషి చేసింది దండోరా ఉద్యమమే, అని వారు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో బియ్యం కోటా పెంచాలని పోరాటం చేసిందని, వృద్ధులు వితంతువుల పెన్షన్ల కోసం పోరాటం



చేసింది దండోరా ఉద్యమం, సామాజిక ఉద్యమాలు ప్రజా సమస్యల పైన 32 సంవత్సరాలుగా ఎంఆర్పిఎస్ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సమాజానికి ఎంతో మేలు చేశారని భవిష్యత్తులో కూడా ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రతి సమస్య పైన ప్రజా ఉద్యమాలు చేపడుతుందని, సమాజం మద్దతు కూడా ఈ ఉద్యమానికి మెండుగా అందించాలని అన్నారు. అదే సందర్భంలో గౌరవ మందకృష్ణ మాదిగ గారికి జన్మదిన పురస్కరించుకొని చౌడాపూర్ మండలం ఎంఆర్పిఎస్ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌడాపూర్ గ్రామ సర్పంచ్ పరిగి నవీన్ కుమార్ ,మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు పరిగి అశోక్, చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు . ఎల్పటి అశోక్ కుమార్ , మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సలీం, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు చెన్నయ్య, చౌడాపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గికుమార్ , అంబేద్కర్ సంఘాల సలహాదారులు తిరుపతయ్య, గోవర్ధన్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి బాలకృష్ణయ్య, అంబేద్కర్ సంఘాల మండల మహేష్, అంబేద్కర్ సంఘాల సలహాదారు శీను, చౌడాపూర్ అంబేద్కర్ సంఘాల మాజీ అధ్యక్షులు గంగపురి రాములు, మిద్దె ప్రభు, పరిగి శ్రీకాంత్ , పరిగిభరత్ కుమార్ వార్డు నెంబర్ , శివకుమార్ , ధూమ, ఆనంద్ , సుధాకర్ ,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గోపాల్ ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా సత్యనారాయణ జన్మదిన వేడుకలు



**బాలానగర్, జూలై 07 (క్రైమ్ మిర్రర్):** ఫతేనగర్ డివిజన్ శివాలయం మాజీ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అయ్యప్ప స్వామి భక్తులు సత్య నారాయణ జన్మదిన వేడుకలను ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ చైర్మన్ రాము ముదిరాజ్, మాజీ కమిటీ సభ్యులు ఆర్.కే. రాజు పటేల్, శివశంకర్ గౌడ్, బస్తీ వాసులు మద్దూరి సుధాం, జి. రాజ్‌కుమార్, గడ్డం సతి, బంగారు శ్రీను పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. సత్యనారాయణ జన్మదిన సందర్భంగా అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.